THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 101951 సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 92

సంపుటి: 19 సంచిక: 63 ** హైదరాబాదు, గురువారం 10-3-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగాపి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

తుది వేలం అమ్మకం

హనుమాన్ టేకిడి గుల్జార్‌లో రెడ్డిహాస్టల్ ఎదుట, ఉమాకాంత్ నాయక్ అడ్వొకేట్ మరియు జి ఎస్. ప్రకాశరావు ఇంటి సమీపమున లైటుతోసహా 159 చ.గజములోగల దేశీయ కవేలి ఇల్లు నెం. 4-1-76ను 18-3-66 ఆదివారం ఉ॥ 10-0 గం. తుది వేలంలో అమ్మబడును. రిజిస్ట్రేషన్ సమయంలో పూర్తి స్వాధీనం చేయబడును.

కమర్ అండ్ కంపెనీ

ఆక్షనీర్స్, 28-2-540 హరిబౌలి, హైదరాబాద్

పంజాబీరాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెసు కార్యవర్గం సిఫారసు

నాల్గవ ప్రణాళికలో పోచంపాడుకు అధిక మొత్తం కేటాయింపు

శాసనసభలో సాగునీటిశాఖ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 9

కీలకమైన ఎగువ కృష్ణా నాగార్జున సాగర్ నీరు జూలై నుండి లభిస్తుందని తాము లోగడ చెప్పిన విషయాన్ని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి నేడు శాసనసభలో పునరుద్ఘాటించారు. నిర్ణయించిన మేరకు సాగు నీరుతప్పక సప్లయి అగలదని మంత్రి చెప్పారు.

ఫీల్డు ఛానలు నిర్మాణము సాగిపోతున్నదన్నారు. కాలువల మార్గము మార్చబడినదని కొందరు సభ్యులు తెచ్చిన విషయము వాస్తవము కాదన్నారు. మొదట నిర్ణయించిన మార్గాన్నే అని చెళకాయన్నారు.

నాగార్జునసాగరు ప్రాజెక్టును కేంద్రపు ప్రాజెక్టుగా పరిగణించి, దానిని కేంద్రమే నిర్వహించాలని కొందరు సభ్యులు చేసిన సూచనను ప్రస్తావించి, రాష్ట్రప్రభుత్వము వలుసార్లు కేంద్రానికి ఈవిషయాన్ని విన్నవించినట్లు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

సాగునీటివద్దుపై శాసనసభలో జరిగిన చర్చకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానము చెబుతూ ఈవిషయాన్ని నేడు శాసనసభలో చెల్లడించారు.

పోచంపాడు ప్రాజెక్టుకు కొద్ది మొత్తమే కేటాయించారన్న విమర్శకు సమాధానము చెబుతూ, శవపంచవర్ష ప్రణాళిక తుదిరూపము ధరించిన తరువాత, ఇంకా ఎక్కువ మొత్తము ఈ ప్రాజెక్టుకు కేటాయించటము జరుగగలదన్నారు.

ప్రస్తుతము నిర్మాణములో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణము ముగిసేవరకూ కొత్త వాటినిచేపట్టదలచలేదనికూడా ఇరిగేషన్ మంత్రి ప్రకటించారు.

గోదావరి బ్యారేజి నిర్మాణము జరగాలని రైతులు కోరుతున్నమాట యథార్థమేనని తెలుపుతూ, వీలయినంత త్వరగా దీని నిర్మాణము ప్రారంభిస్తామన్నారు. దీని నిర్మాణానికి రైతులు ముందుగానే సొమ్ము పెట్టబడి పెడతామన్నారని, దీని స్వీకారానికి వీలుగా ప్రత్యేక చట్టాన్ని తయారుచేయుటకు చర్యలుతీసికొంటున్నామని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

ఎవుడో పునాదిరాయివడి నిర్మాణము ఎటూ తేగకుండా ఉన్న వంశధార ప్రాజెక్టు విషయము ప్రస్తావించి ఇది ఒరిస్సా, ఆంధ్ర రాష్ట్రాలకు విని యోగపడగల ప్రాజెక్టు అని, దాని నిర్మాణానికి కేంద్రముతో సంప్రదింపులు జరుగుతున్నాయనీ మంత్రి చెప్పారు.

ప్రతిపాదించిన కోత తీర్మానాలన్నీ వీగిపోగా, ప్రతిపాదనను సభ ఆమోదించినది.

—

తుంగభద్ర ప్రాజెక్టు

నిర్మాణపు ఖర్చులు 120 కోట్లకు పెరిగే సూచన

తెనుగుపూరు, మార్చి 9

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి రు. 97 57 కోట్లు ఖర్చవుతుందని తొలుత అంచనా వేయబడింది. కాని చివరకిది రు 120 కోట్లకుమించే సూచనలు కనుపిస్తున్నాయి.

తుంగభద్ర ఎగువ కాలువ రెండవ దశ నిర్మాణమూ, ఎడమగట్టున విద్యుచ్ఛక్తి కేంద్రపు నిర్మాణం ఇంకా మంజూరు గాలేదని తుంగభద్ర బోర్డు ప్రచురించిన వార్షిక నివేదికలో పేర్కొనబడినది.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మొత్తం 12,09;970 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. మైసూరు 8 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌లో 4 లక్షల ఎకరాలు ఈ ప్రాజెక్టువల్ల సాగవుతుంది.

జాన్సన్ వ్యాఖ్యలపట్ల శ్రీమతి ఇందిరా గాంధి అభిప్రాయం

టోరొంటో, మార్చి 9

భారతదేశంలోని వ్యవసాయ సంస్కరణలు, పాకిస్తాన్‌తో భారతశాంతి యుత సంబంధాలపట్ల యితీవల ప్రెసిడెంటు జాన్సన్‌చేసిన వ్యాఖ్యానాలు భారత ప్రభుత్వానికి అమెరికాఇస్తున్న ఆర్థిక సహాయముతోపాటు ఆంక్షలు విధించినట్టుకాదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అభిప్రాయము వెలిబుచ్చారు.

గతశాతి కెనెడియన్ ప్రెస్ క్లబ్ స్టాగ్ కార్పొరేషన్ ప్రసారములనేసిన టెలివిజను కార్యక్రమములో భారత ప్రధాని ఈఅభిప్రాయం వెల్లడించారు.

ఎలాంటి రాజకీయ ఆంక్షలనుసహించని భారతప్రభుత్వం ఇటీవలి జాన్సన్ ప్రకటనను ఆంక్షలుగా భావించడము లేదా అని టెలివిజన్ ఇంటర్వ్యూలో అడిగారు.

భారతదేశం వ్యవసాయ సంస్కరణలను అమలుచేయడానికి, పాకిస్తాన్‌తో సంబంధాలను పునరుద్ధరించుకోడానికి ప్రయత్నిస్తూవుంది. కాబట్టి అవి ఆంక్షలుఅనిపించుకోవని ఆమెచెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి మార్చి 28 న అమెరికాకు పర్యటనార్థము వెళ్ళుతున్నారు.

ఈ నెలాఖరుకు 54 వేల 700 గ్రామాలకు విద్యుత్తు

న్యూఢిల్లీ, మార్చి 9

ఈయేడు మార్చి 31 వ తేదీవరకు దేశములో మొత్తం 54,700 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగచేయబడగలదని, నీటి పారుదల సౌకర్యాలు విద్యుచ్ఛక్తి, వ్యవహారాల మంత్రిత్వశాఖకు ఇటీవల అందిన లెక్కలబట్టి తెలుస్తున్నది. ఈ శాఖానికి నిర్ణయించిన లక్ష్యంకన్న ఇది 7,700 గ్రామాలు అధికం

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వేగముగా అభివృద్ధి చెందేందుకు సహాయపడటానికి గాను ఉద్దేశించబడిన గ్రామ విద్యుదీకరణ కార్యక్రమములో వ్యవసాయానికి వినియోగపడే పంపుసెట్లకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయటానికి ఆధిక ప్రాముఖ్యం ఇవ్వబడింది. దేశములో ప్రస్తుతం ఆహారధాన్యాలకొరత ఏర్పడటంతో, ఈ కార్యక్రమాన్ని తీవ్రంగా అమలు పరచటం జరుగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి విద్యుచ్ఛక్తి సరఫరా సమకూర్చబడిన వ్యవసాయ పంపుసెట్ల సంఖ్య 4,81,251 వుంటుంది గత సంవత్సరం ఇదే కాలంలోని సంఖ్యకన్న ఇది 81,206 అధికం.

—

భద్రాద్రికి ఈసారి 2 లక్షల యాత్రికులు

కొత్తగూడెం, మార్చి 9

శ్రీరామ నవమి- సీతారామకళ్యాణోత్సవాలకు భద్రాద్రికివచ్చే యాత్రికుల సంఖ్య ఈసారి 2 లక్షల వరకూ ఉంటుందనిఅంచనావేసి తదనుగుణంగా ఏర్పాట్లు సాగిస్తున్నారు. శ్రీరామ నవమి మార్చి 31న జరుగుతుంది. కళ్యాణమండపం చుట్టూ 150 పేషన్ విభాగాలు ఏర్పాటవుతున్నాయి. తలంబ్రాలు పంచేప్పుడు ఎట్టి రద్దీ లేకుండా తగు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కేరళలో మార్చి 20 నుండి బియ్యం రేషన్ హెచ్చింపు

రోజుకు 160 గ్రాముల బియ్యం ఇస్తూ గోధుమ రేషన్ 20 గ్రాములు తగ్గింపు

తిరువేంద్రమ్, మార్చి 9

అనవరతి ముందు కేరళ రాష్ట్రంలో ఇవ్వబడిన 160 గ్రాముల స్థానే బియ్యం రేషన్‌ను మార్చి 20 నుండి పెంచుతున్నారు.

కేంద్రాహార శాఖ సహాయ మంత్రి శ్రీ పనంపల్లి గోవిందమేనన్ విలేఖరులకు ఈ విషయం ప్రకటించారు. ఈ నిర్ణయం అమలు పరచడానికి తగు నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు.

రోజుకు మనిషికి 160 గ్రాముల చొప్పున రేషన్ ఇచ్చేట్లయితే కేరళ రాష్ట్రానికి 75 వేల టన్నుల బియ్యం కావాలి, గోధుమ రేషన్ ప్రస్తుతపు 140 గ్రాములనుండి 120 గ్రాములకు తగ్గిస్తారు. కాగా మార్చి 20 నుండి కేరళలో ప్రతివారికి 280 గ్రాములు (10 ఔన్సులు) రేషన్ లభిస్తుంది శ్రీమేనన్ నేడుఎర్నాకులంవెళ్ళారు

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యపు పెంపుదల

కొత్తఢిల్లీ, మార్చి 9

కేంద్ర ప్రభుత్వోద్యోగులలో వెయ్యి-2,250 రూపాయల వేతనము పొందేవారికి, వందరూపాయలు కరువు భత్యంగా ఇచ్చుటకు కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఇది ఈ సంవత్సరం మార్చినుండి అమలులోనికి వస్తుంది. కరువు భత్యపు పెంపుదలలో జీవన వ్యయప్రమాణ పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకోలేదనీ, అందువేత ముందు దీనిని దృష్టిలో పెట్టుకొని ముందు కరువుభత్యం పెంచబడదని కేంద్రప్రభుత్వము ప్రకటించింది.

సహకార చక్కెర మిల్లుల నిర్వహణ పైవిచారణ సంఘం

నియమించనున్నట్టు శాసనసభలో డా॥ యమ్. చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాదు, మార్చి 9

రాష్ట్రంలోని సహకార చక్కెర మిల్లుల నిర్వహణపై దర్యాప్తు జరిపే నిమిత్తం ముగ్గురు ఆర్థిక శాస్త్రవేత్తలతో ఒక కమిటిని ప్రభుత్వం నియమించనున్నదని నేడు శాసనసభలో ఆర్థికమంత్రి డా. యమ్. చెన్నారెడ్డి వెల్లడించారు

రాష్ట్రంలోని సహకార చక్కెర మిల్లులు పనిచేసే విధానంపై జరిగిన అరగంట చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి ఈకమిటీ విషయం వెల్లడించారు. ప్రొ. గాడ్గిల్‌ను ఈకమిటికి నాయకత్వం వహించుమని కోరవచ్చునని ఆయన చెప్పారు.

శ్రీ కె. గోవిందరావు (కమ్యూ) ఈచర్చను ప్రారంభిస్తూ రాష్ట్రంలో పయివేటు చక్కెరమిల్లులు లాభాలు ఆర్జించగా, సహకారమిల్లులు రూ1.22 కోట్లకుపైగా నష్టాన్ని పొందాయని ప్రభుత్వం ఈమిల్లుల పనిపట్ల శ్రద్ధ చూపడంలేదని, దర్యాప్తు కై వెంటనే అధికార అనధికార సభ్యులతో ఒక కమిటిని నియమించాలని కోరారు.

శ్రీ కృష్ణం రాజు బహదూర్ (కాం) మాట్లాడుతూ ఆయా సహకార మిల్లులలో రైతులకు అధికధర చెల్లించడం, వేజ్‌బోర్డు సిఫార్సులను అమలు చేయడం, అత్యవసర తీరువధకం తదితర కారణాలవల్లమాత్రమే ఈనష్టం వచ్చిందని అనిపిలేక అసమర్థతవల్ల కాదని చెప్పారు.

శ్రీ యమ్ రామగోపాల్ రెడ్డి నేషనల్ కెమోక్రాట్స్ ప్రసంగిస్తూ ఈనష్టాలు కేవలం నిర్వాహకుల అసమర్థత వల్లనే వచ్చాయని నిమర్శించారు.

....

మార్కెటింగ్ సొసైటీ సొమ్ము దుర్వినియోగం

విచారణ జరుగుతున్నట్లు శాసనసభలో సహకార మంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 9

చింతలపూడి తాలూకా సహకార మార్కెటింగు సొసైటి వ్యవహారాలపై దర్యాప్తు జరుగుతున్నట్లు సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి శాసనసభలో చెప్పారు.

సొసైటి అధ్యక్షులు దొంగసంతకాలుచేసి, రు. 24,100వరకూ సంతకర్చులకు సొసైటి సొమ్మును వాడుకొన్నట్లు విచారణలో తేలినదని మంత్రి చెప్పారు.

అధ్యక్షుని ప్రాసిక్యూటు చేయుమని సహకారసంఘాల డిప్యూటి రిజిస్ట్రారు పోలీసు సూపరింటెండెంటు కోరినట్లు, పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు మంత్రి వివరించారు.

చర్చలో ముఖ్యమంత్రి కలుగచేసుకుని సహకార సంఘాలలో సొమ్ము దుర్వినియోగం అయినట్లు వచ్చిన ఫిర్యాదుల దర్యాప్తు చురుకుగా సాగేట్లు చూడుమని పోలీసు ఇన్స్పెక్టరు జనరలును కోరుతానని అన్నారు.

—+

గోవా బడ్జెటులో 433 లక్షల లోటు

పాంజిం, మార్చి 9

గోవా, డామన్, దయ్యూ ప్రాంతాలకు 1966 - 67 సంవత్సరపు బడ్జెటును నేడు గోవా శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ దయానందబాండోడ్కర్ ప్రవేశపెట్టారు. బడ్జెటులో 433.50 లక్షల రివెన్యూలోటు చూపబడింది.

రివెన్యూ ఆదాయం వద్దు కింద 482.17 లక్షలు చూపబడింది. రివెన్యూవ్యయంవద్దుకింద రు. 65 67 లక్షలు చూపబడి ది.

కాగా బడ్జెటులో లోటును గాంటు రూపములో కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది

వార్తా పత్రిక పేజీలను బట్టి ధర నిర్ణయం

చిన్న పత్రికల అభివృద్ధికి అవసరమని చిన్న వార్తా పత్రికల విచారణ సంఘ సూచన

కొత్తఢిల్లీ, మార్చి 9

పేపరువెల దాని పేజీల సంఖ్యను బట్టి ఉండాలని, ఈవిధంధనను అమలు పరచుటకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని చిన్న వార్తా పత్రికల విచారణసంఘం సూచించింది. సంఘ సభ్యులు తొమ్మిది మందిలో నలుగురు ఈసూచనను వ్యతిరేకించారు.

చిన్న వార్తా పత్రికల అభివృద్ధికి ఈనియమం అవసరమని సంఘంలోని మెజారిటీ సభ్యులు (ఐదుగురు) అభిప్రాయపడ్డారు.

1956వ సంవత్సరంలో అమలులోనికి వచ్చిన వార్తా పత్రికల (పేజీలను బట్టి ధర) చట్టమూ, 1960 లో అమలులోనికివచ్చిన వార్తా పత్రికల (పేజీలనుబట్టి ధరల) చట్టమూ రాజ్యాంగ విరుద్ధం గాన చెల్లవని సుప్రీం కోర్టు రెండు సందర్భాలలో తీర్పు చెప్పింది.

విచారణ సంఘానికి శ్రీ ఆర్. ఆర్. దివాకరు అధ్యక్షులు. ఈ రిపోర్టును రేడియో సమాచార శాఖా మంత్రి శ్రీ రా జా బహదూర్ పార్లమెంటు ఉభయ సభలకూ సమర్పించారు.

కెయిరోలో శిఖరాగ్ర సమావేశం

నాసర్, టిటోల ప్రయత్నాలు

కెయిరో, మార్చి 9

అంతర్జాతీయ పరిస్థితిని శాంతి పరిణామాలను పరిశీలించేందుకు ఈనెలలో కెయిరోలో శిఖరాగ్ర సమావేశము ఏర్పాటు చేయడానికి అల్యూఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, యుగోస్లావియా అధ్యక్షుడు టిటో కలిసి అనేక ఆసియ రాజ్యాలు, ఆఫ్రేషియా రాజ్యాల అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

ఈ శిఖరాగ్ర చర్చలకు 20 నుండి 35 దేశాలవరకూ ఆహ్వానించాలని ఉభయులూ తలపెట్టారట. ఏమైనా సంపూర్ణ స్థాయిలో ఆసియరాజ్యాల సమావేశం జరుగుతుందని భావించబడడము లేదు.

కెయిరోలో ఆసియ ఆఫ్రేషియా రాజ్యాల సమావేశం జరిగితే పదవీచ్యుతుడయిన ఘనా అధ్యక్షుడు డా॥ క్యమేనుక్రుమా కూడా హాజరవుతాడనితెలుస్తున్నది-

....—

జౌళి కార్మికుల సమ్మె విరమణ కృషి వైఫల్యం

బొంబాయి, మార్చి 9

పది దినాలనుండి సమ్మెచేస్తున్న 2 లక్షల మంది బొంబాయి జౌళి కార్మికుల సమ్మెను విరమింపజేయడానికి నేడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి నాయక్ జరిపిన కృషి విఫలమైంది. ఆయన నేడు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఏ. డాంగే, తదితరులతో 2 గంటలసంప్రదించారు.

కార్మికులు అత్యాచారాలు జరుపుతుంటే పోలీసులు సరైనరక్షణకల్పించలేదని ఆరోపిస్తూ ఒక శాసనసభ్యునితో పాటు 20 మంది కాంగ్రెసు వాదులు నేడు నిరశనదీక్ష పూనారు. దీక్ష విరమించి పరిస్థితి మెరుగుపడడానికోర్డ్ డాల్మిందికా శ్రీ వి. పి. నాయక్ విజ్ఞప్తి చేశారు.

నిన్న బొంబాయిలో జౌళి కార్మికుల సమ్మె వాతావరణం ఉద్రిక్తంగాఉండి పలుచోట్ల ఘర్షణలు జరిగాయి. మిల్లు ప్రాంతాలలో దుకాణాల లూటీ జరిగింది. పోలీసులు అనేకులు గాయపడ్డారు. ఉద్రిక్త కార్మికులు గృహదహనాలకు కూడా తలపడ్డారు.

కంచే చేను మేస్తే....

జామ్‌నగర్, మార్చి 9

ఇక్కడి పోలీసుశాఖలో నలుగురు పోలీసులు జూదం ఆడుతుండగా అరెస్టు చేయబడ్డారు. ఈ పోలీసులుకాయటి వారితో జూదం ఆడుతుండగా పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు గత సోమవారంనాడు వారినిఅరెస్టు చేశారు.

—

నవచైనా వార్తాసంస్థ భవనం ధ్వంసం

జకార్తాలో విద్యార్థుల అలజడి

జకార్తా, మార్చి 9

జకార్తా హైస్కూళ్ళ విద్యార్థుల గుంపు నేడు ఇక్కడి నవచైనా వార్తా సంస్థకు చెందిన భవనముపై దాడిచేసి భవనములోని సామగ్రినంతా ధ్వంసం చేశారు. పైకప్పును కొంత భాగము కాల్చివేశారు.

ఆవరణలో వున్న ఒక కారును తలకిందులు చేసి, గ్యారేజీలోవున్న మరో కారును ధ్వంసం చేశారు.

విద్యార్థులు మొదటిసారిగా అనధికార భవనాలపై దాడి చేయడము ప్రారంభించి పీకింగ్ భవనాన్ని చుట్టుముట్టారు. ఈ వార్తాసంస్థకు చెందిన ఇద్దరు చైనీస్ విలేఖరులు, చైనీస్‌అనుకూల వాదకులు మొదలయిన వీబ్బందికి ఏమీ గాయాలు తగలలేదు.

జకార్తాలోని వివిధ పాఠశాలలకు చెందిన 10 వేల మంది విద్యార్థులు బేసిక్ విద్యామంత్రిత్వశాఖ భవనంపై దాడి చేసి సాయుధ కావలాదారుల్ని తరిమేశారు. ఆతర్వాత ఆ భవనము గదులకు తాళాలు వేయించి తాళము చెవులు తమతోపాటు విద్యార్థులు తీసికెళ్ళారు. బేసిక్ విద్యాశాఖ మంత్రి మమార్గజోను వెళ్ళిపోవలసిందని నినాదాలు చేశారు మమార్గజో కమ్యూనిస్టు అని వారి ఆరోపణ.

గత వారం రోజుల నుండి ఉన్నత పాఠశాలల విద్యార్థులు రోజూ ఊరేగింపులు నేవదిస్తూ డా॥ సుబాంధియో విదేశాంగమంత్రిత్వశాఖను రద్దుచేయాలని కోరుతున్నారు.

.... — ....

ఫ్రెంచి ఆధిపత్యంలో అమెరికన్ బలాలు

ఫ్రాన్స్‌లో నిలుపడానికి జాన్సన్ విముఖత

వాషింగ్‌టన్, మార్చి 9

ఫ్రాన్సులో అమెరికన్ సైనికబలాలను ఫ్రెంచివారి ఆధిపత్యం కిందపెట్టడానికి అమెరికా అంగీకరించదని పెసిడెంటు జాన్సన్ జనరల్ డీగాలుకు చెప్పినట్టు నేడిక్కడ దౌత్యవర్గాలు వెల్లడించాయి.

యూరోప్‌లోని నాటో సైనిక ఒప్పందము నుండి ఉపసంహరించుకునే నిమిత్తము అమెరికన్ సైనిక బలాలను ఫ్రాన్స్‌లో ఫ్రెంచి ఆధిపత్యము కింద వుంచాలని ఇటీవల జనరల్ డీగాల్ పెసిడెంటు జాన్సన్‌కు వ్రాసారు.

ఈలేఖకు జవాబు వ్రాస్తూ పెసిడెంటు జాన్సన్ ఫ్రెంచి వారి ఆధిపత్యానికి విముఖత తెలిపారు.

....

ఉస్మానియాకు త్వరలోనే భారీ టెలిస్కోపు

వరంగల్, మార్చి 9

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో త్వరలోనే 48 అంగుళాల టెలిస్కోపు అమర్చి ఖగోళశాస్త్రములో ఉన్నత విద్యాభ్యాసానికి ఏర్పాట్లు జరుగగలవని నిన్న ఇక్కడ వైస్-ఛాన్సలర్ డా॥ డి యస్. రెడ్డి వెల్లడించారు.

స్థానిక అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో ప్రసంగిస్తూ ఈఏర్పాట్లు బర్మింగ్‌హామ్ యూనివర్సిటీ సహకారంతో, గ్రాంట్స్‌కమిషన్ పరోక్షంతో జరుగుతున్నాయని అలాగే రసాయనశాస్త్రం, భూగర్భ భౌతికశాస్త్రంలో కూడా ఉన్నత విద్యాభ్యాసానికి యేర్పాట్లుచేసే ప్రతిపాదన వుందని చెప్పారు.

కేంద్రంఅవసరచర్యలు గైకొనాలని తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 9

పంజాబీభాష అధికార భాషగా పంజాబీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెసు కార్యవర్గం ఈవేళ కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ రాత్రి మూడు గంటలపాటు కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై పంజాబీ సుబాపై ఈ నిర్ణయము గైకొన్నది.

ప్రస్తుతపు పంజాబు రాష్ట్రంనుండే పంజాబీభాష అధికారభాషగా కొత్త రాష్ట్రం ఏర్పాటు కావాలని ప్రతిపాదించబడింది. ఇందుకు కేంద్రం అవసరచర్యలు తీసుకోవాలని కూడా కాంగ్రెసు కార్యవర్గం తన తీర్మానంలో కోరింది.

కార్యవర్గ సమావేశానంతరం పంజాబీసుబాను గురించిన తీర్మానంపై అభిప్రాయం వెల్లడిస్తూ "ఇది సరైన సమయానుకూలమైన నిర్ణయం" అని విదేశాంగమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ అన్నారు.

యాదగిరి దేవస్థాన కమిటి సమావేశం

(గోలకొండ పత్రిక విలేఖరి)

యాదగిరి, మార్చి 9

శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన నిర్వాహకకమిటీ సమావేశం ఇటీవల శ్రీ పన్నాలాల్ పిట్టి అధ్యక్షతన జరిగినది.

సమావేశములో సీతారామయ్య శాస్త్రి, కె-పురుషోత్తమరెడ్డి, ఎ-సత్యనారాయణరావుఅడ్వొకేటు, టి-లక్ష్మారెడ్డి (భువనగిరి పంచాయతీ సమితి అధ్యక్షులు) జరిగి రామస్వామి (ఎం-ఎల్-ఏ), వన్నారం, వరదాచారి రావు (కరీంనగర్) ఇ-ఎన్-జోషి (వరంగల్), టి-గజరాజు (హైదరాబాదు) రాందయాళ్ సేట్ (కార్యదర్శి)పాల్గొన్నారు.

స్వామివారి సందర్శనార్థం విచ్చేసే భక్తులకు వలయు సౌకర్యాలకల్పనపట్ల ఈ సమావేశంలో చాలా సేపు చర్చ జరిగినది.

శ్రీస్వామివారి సన్నిధిలో పూర్వం నుండి వస్తున్న సామూహిక ప్రసాదాల వినియోగవద్దతిని ఈ మధ్య మార్చుచేసిన కారణంగా భక్తుల నుండి తిరిగి దానిని అమలు పరచాలనివచ్చిన విజ్ఞప్తులను ఈ సమావేశం పరిశీలించినది.

స్వామివారి బ్రహ్మోత్సవముల సందర్భంగా భువనగిరి తాలూకా పలు గణాభివృద్ధి శాఖ వారు గోశాలవద్ద పశుప్రదర్శనం ఏర్పాటు చేశారు. పలు గ్రామాల నుండి మేయిన పశువులను ఈ ప్రదర్శనానికి రైతులు తీసుకవచ్చారు- ఎన్నికయిన వాటికి శ్రీ పన్నాలాల్ పిట్టి బహుమతులు ఇచ్చారు.

—

ఉప్పురవాణాపై సర్‌చార్జి

మూడు శాతం తగ్గింపునకు పరిశీలన: శ్రీ పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 9

ఉప్పురవాణాపై మూడు శాతము సర్‌చార్జిని తగ్గించే అంశంపట్ల రైల్వే శాఖ పునఃపరిశీలన జరుపగలదని నేడు లోకసభలో రైల్వేశాఖ మంత్రి శ్రీ యస్-కె- పాటిల్ ప్రకటించారు.

రైల్వే బడ్జెటుపై జరుగుతున్న చర్చకు శ్రీ పాటిల్ సమాధానమిస్తూ ఉప్పుపై రవాణా సర్‌చార్జివల్ల ఇతర సామాగ్రులపై వచ్చే రవాణా ఆదాయములో మూడోభాగము ఉండగలదని అన్నారు.

చక్కెర, వనస్పతి నూనెలు మొదలైన వాటిపై రవాణా చార్జీలను తగ్గించినందువల్ల రైల్వేశాఖసభ్యులు అభిసంధి చాలని, పైసర్‌చార్జి అంత ఎక్కువ కాదని శ్రీ పాటిల్ చెప్పారు.

ఆతర్వాత ఆయన రైల్వే మార్గాల విస్తీర్ణ కార్యక్రమాలను వివరించారు.

ఉత్తరప్రదేశ్‌లో ఆకలి చావులు సంభవించలేదు

లోకసభలో శ్రీ సి సుబ్రహ్మణ్యం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 9

ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాదు లేక ఇతర జిల్లాలలో ఆకలి చావులు సంభవించాయనేది నిజముకాదని నేడు లోకసభలో ఆహార-వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఖండించారు.

సోషలిస్టు సభ్యులు అనేక మార్లు మధ్యలో జోక్యము చేసుకుంటున్నప్పుడు ఆహారమంత్రి ఉత్తరప్రదేశులో ఆకలి చావులు సంభవించాయనే అంశముపై ప్రకటన చేశారు.

యు. పి. లోని కొన్ని పత్రికలలో ఇద్దరు ఆకలివల్ల చనిపోయారని ప్రచురించబడిన కొన్నివార్తల దృష్ట్యా అక్కడి అధికారులు విచారణ జరుపగా అసలు చనిపోయిన వ్యక్తి వయస్సు 70 సంవత్సరాలు అని,అతను ఆకలితో చావలేదని తేలింది. ఇక రెండో చావు విషయంలో చనిపోయినవ్యక్తి ఇంట్లో సోదా జరిపితే అక్కడ 60 శేర్ల పప్పులు, 10 శేర్ల పప్పు, 30 శేర్ల బంగాళాదుంపలు ఇంకా వంకాయలు, 10 కుండల పప్పు కనపడింది. అవ్యక్తి ఇక ఎట్లా ఆకలి చావుకు గురి అవుతాడో చెప్పలేము.

శ్రీ మధులిమాయే ఇంకా పలు గురుసభ్యులు ప్రవేశపెట్టిన ఒకవళ్ళకు ఆహారమంత్రి యీ సమాధానమిస్తున్నప్పుడు, అసలు "ఆకలి చావు" అంటే ఏమిటో నిర్వచించవలసిందని కొందరు సోషలిస్టు సభ్యులు మధ్యలో పట్టుబట్టారు దానితో సభా కార్యక్రమానికి అంతరాయము కలిగింది. ఒకసోషలిస్టు సభ్యుడు సభలోనుండి వెళ్ళిపోయాడు.

ఆతర్వాత ఆహారమంత్రి తమ సమాధానాన్ని కొనసాగిస్తూ ఆకలి చావుల నేవి సంభవిస్తే ఎవరికి తెలియకుండా ఉండవనీ ముందు ప్రతిపక్షాలు వెంటనే ఆరోపణాన్ని ఊరేగింపుగా తీసికెళ్ళి ప్రచరిస్తారనీ వ్యాఖ్యానించారు.

అప్పుడు శ్రీ మధులిమాయె, శ్రీ హీరేన్ ముఖర్జి మంత్రిని ఉత్తర ప్రదేశ్‌లో ఆహారంకొరత లేక పౌష్టికాహారం దొరకక చనిపోయిన వారి లెక్కలను తెప్పించవలసిందనికోరారు.

డా॥ రామ్‌మనోహర్ లోహియా మాట్లాడుతూ అసలు ఆకలి చావులు వంద గ్రాములు లేదా అంతకుతక్కువగా రేషనింగ్ ఇస్తే సంభవిస్తాయా అనేది ముందు తేలాలని అన్నారు.

....

సాగువనరుల అభివృద్ధికి మాస్టరు ప్లాను

హైదరాబాదు, మార్చి 9

సాగువనరుల అభివృద్ధికి తయారు చేసిన మాస్టరు ప్లానును అమలు జరుపుటకు వీలుగా ఒక సబ్‌డివిజన్‌ను ఏర్పాటు చేసినట్లు, దాని కాలూకు నిబ్బంది పనిచేయటం ప్రారంభించినట్లు సాగునీరు,వ్యవసాయశాఖమంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి శాసనసభలో నిన్న వెల్లడించారు. నాల్గవ ప్రణాళికలో చేర్పుటకు వీలుగా ప్రాజెక్టుల పరిశీలనలు జరుపుట ఈఅదనపు నిబ్బంది పని అని మంత్రిచెప్పారు.

1966-67వ సంవత్సరంలో మైనరు ఇరిగేషన్ పనులకు నాలుగుకోట్ల కేటాయించబడినట్లు చెప్పారు.

తెలుసుకోండి

మోడర్న్ థియేటర్స్ వారి చిత్ర

వెంకటాచలం

వెంకటాచలం

దర్శకత్వం

బి. విఠలాచార్య B. E.

టైటిల్స్:

కృష్ణ, లాల్

రాజమహల్

మధురానగరి

నేడు 2 ఆటలు 6.00, 9.30

అంధ్రప్రదేశ్ అంతటా డిస్ట్రిబ్యూటర్స్

మద్రాస్ ఎంటర్ ప్రైజెస్

త్వరలో విడుదల

కే. చూడండి



రచించి దర్శకత్వం వహించిన

జమీందార్

అప్పులపాలయిన జమీందారు తన ఆస్తిని కాపాడుకొనుటకు తమ్ముణ్ణి ఎలా మోసగించాడు అనే కథతో

రీగల్ - హైదరాబాద్

ఆటలు: 2.15, 6.00, 9.30

— జానకి రిలీజ్

121 వ రోజు

ప్రభాత్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 1.45, 6.45, 9.30

జానపద - వరలక్ష్మి

భారత్ నిల్ కుమ్ కరీంనగర్ లోధన్

ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

అఖండ 3 ఆటలు

విజయవాడ పిరమిడ్

వీరపాండ్య కట్టబ్రహ్మన

కా: ఎస్. కృష్ణమూర్తి, నర్సిని, రాగిణి, శివాజీగణేశన్, జెమినీగణేశన్.

దర్శకత్వం: బి. ఆర్. పంతులు

దీపక్ - హైదరాబాద్

ఆటలు: 2.30, 6.00, 9.30

—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

చాంద్రి విశ్వావసు సం॥

ఫాల్గున కృష్ణ చవితి

రా 7-5 స్వాతి తె 5-12

వర 11-42 మొ: 1-13 వరకు

(శాలివాహనశకము: 19-12-1887)

10-3-1966 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

10 మార్చి 1966 గురువారం

పశ్చిమ బెంగాల్ పరిస్థితి

—(o)—

పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా, నాడియా ప్రాంతాల నుండి హింసాత్మక కృత్యాలకు సంబంధించిన కొత్త వార్తలేమీ ప్రకటితము కానప్పటికిని గడచిన కొద్ది రోజులలో పెద్ద యెత్తున జరిగిన దౌర్జన్యాల, దుండగాల, హింసాత్మక చర్యల ప్రభావము మాత్రము తగ్గినట్లు కనుపించడము లేదు. ప్రజల ఆస్తిపాస్తులను నాశనము చేయడము, ప్రభుత్వ యంత్రాంగాన్ని చిందర వందర చేసి ప్రజలదైనందిన జీవితాలకు భంగము కలిగించడము, హింసాత్మక కృత్యాలకు దిగి, అరాజకత్వాన్ని వ్యాపింపజేసి శాంతి భద్రతలకు విఘాతము కలిగించడము మన ప్రజాస్వామిక సభ్య సమాజములో జరుగవలసిన పనులు కావు. ఇటువంటి అరాజక చర్యలను ప్రభుత్వము యెంత గట్టిగా వీలయితే అంత గట్టిగా అణచి వేయక తప్పదు.

పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా నాడియా ప్రాంతాలలో యిటీవల తలయెత్తిన తీవ్రమైన పరిస్థితులకు కేవలము తిండి లేకపోవడమే కారణమని చెప్పడానికి వీలులేదు. ఆహార ధాన్యాల కరువు యేర్పడినచో, ఆహారముకొరకు ప్రజలు శాంతియుతమైన పద్ధతులలో ఆందోళన ప్రకటించినచో యెవరికిని అభ్యంతరము ఉండదు; అటువంటి ఆందోళన పట్ల మనము సానుభూతిని గూడ ప్రకటించగలము. కాని పశ్చిమ బెంగాల్ లో యిటీవల జరిగిన హింసాకాండకు కారణాలు వేరే ఉన్నట్లు స్పష్టమగుచున్నది. పశ్చిమ బెంగాల్ లోని ఆహార పరిస్థితిని గురించి ప్రతిపక్ష సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలకు సమాధానముగా మాట్లాడుచు కేంద్ర ప్రభుత్వ ఆహార శాఖా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పశ్చిమ బెంగాల్ ఆహార పరిస్థితి అంత తీవ్రముగా లేదని పార్లమెంటులో తెలిపినారు. ఇతర ప్రాంతాలలో పంటలు చెడిపోయినప్పటికిని పశ్చిమ బెంగాల్ లో మాత్రము పంటలు మామూలుగానే ఉన్నవని యిందుకు తోడు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము వద్ద మూడు, నాలుగు లక్షల టన్నుల బియ్యము నిలువ ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించినారు

కేంద్ర ప్రభుత్వము గూడ మరొక లక్ష టన్నుల బియ్యాన్ని అందించడానికి సిద్ధమయినదని, అయితే పశ్చిమ బెంగాల్ లో కొనసాగుచున్న "రాజకీయ పోరాటము"లో ఆహార ధాన్యాల అవసరము లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అభిప్రాయపడినారని శ్రీ సుబ్రహ్మణ్యం పార్లమెంటులో వివరించినారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అభిప్రాయ పడినట్లు నిజానికి అక్కడ ప్రతిపక్షాలు రాజకీయమైన పోరాటాన్ని నడుపుచున్నవి. ప్రజల ఆహార సమస్యకంటె తమ రాజకీయ ప్రయోజనాలే అక్కడి ప్రతిపక్షాలకు ప్రధానముగా కనబడుచున్నవి. ఈ సమావేశములో యింతవరకు ఒక్కసారి గూడ బెంగాల్ శాసనసభ సరిగా పనిచేయలేదు; యిందుకు ప్రధానమైన కారణము ప్రతిపక్షాల అక్రమ ప్రవర్తన తమ రాజకీయ ప్రయోజనాలకొరకు ప్రజాస్వామిక వ్యవస్థను ఛిన్నాభిన్నము చేయడానికి బెంగాల్ ప్రతిపక్షాలు జరుపుచున్న ప్రయత్నాలు యెంత మాత్రము సహించరానివి.

రాష్ట్రీలా కమిషన్ పని

మూడు సంవత్సరాలలో పూర్తికాగలదని న్యాయమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 9

1966 జనవరి ఆఖరు వరకు రాష్ట్రీలా కమిషన్ ప్రభుత్వానికి 36 రిపోర్టులను అందచేసిందని న్యాయ మంత్రి నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిచ్చారు

ఈ 36 రిపోర్టులలో కమిషన్ 320 చట్టాలను సమీక్షించి వాని లో చేయదగుమార్పులనుచేర్పులనుసూచించింది. మూడుసంవత్సరాలలోగా ఈకమిషన్ తనపనిని పూర్తి చేయగలదు.

ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయం

హైదరాబాదు, మార్చి 9

ప్రాథమిక సంస్థల పాఠశాలలలో పని చేసిన ఉపాధ్యాయులతోసహా అన్ని ప్రభుత్వేతర పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకుకూడా 1961 ఏప్రిల్ 1వ తేదీకి ముందుగా రిటైరైన ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయాన్నిఅందజేసే పథకము వర్తిస్తుంది. ఈవివరణను అర్హులైనఉపాధ్యాయులందరూ గుర్తించి, ఉద్దేశించబడిన పద్ధతిలో 1966 మార్చి 31 లోగా విద్యాశాఖ డైరెక్టరు, హైదరాబాదు-22కు దరఖాస్తులు పంపించవచ్చు.

రవీంద్ర భారతిలో సోవియట్ బ్యాలెట్ ట్రూప్స్ ఇటీవల ప్రదర్శనల ఇచ్చారు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వారి సతీమణి కళాకారులతో శ్రీమతి బ్రహ్మానందరెడ్డి కళాకారుల బృందం నాయకుని పుష్పమాలతో అలంకరించారు. బ్యాలెట్ నుండి కొన్ని దృశ్యాలు.

భూమిశిస్తుకు తాత్కాలికరసీదులకు బదులు పాస్ బుక్కులు

ప్రవేశపెట్టు నిశ్చయించినట్లు రెవిన్యూ పద్దును ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీరామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాదు, మార్చి 9

భూమిశిస్తుసంబంధించి 1965-66 సంవత్సరానికి రైత్వారీ మరియు వివిధ రాబడులక్రింద మొత్తం 26 కోట్ల రూపాయలు రాగలవని అంచనావేయబడిందనీ 1965-66 సంవత్సరపు సవరించిన అంచనా 18 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చినదనీ రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో రెవిన్యూశాఖ పద్దులను ప్రవేశపెడుతూ వెల్లడించారు.

తాత్కాలిక భూమిశిస్తురసీదులను, పట్టాదార్ల పాస్ బుక్కులను జారీచేసే విధానాన్ని ప్రభుత్వం ఇదివరకే ప్రవేశపెట్టింది. పాస్ బుక్కు సమూనాను తగినవిధంగా మార్చి, భూమిశిస్తు పాస్ బుక్కుగా దానిని ప్రవేశపెట్టడానికి ఉత్తరువులు జారీచేసింది.

భూమిశిస్తు చెల్లించినవుడల్లా పాసు బుక్కులోనే వాటిని నమోదుచేయటం జరుగుతుండిగనుక, తాత్కాలిక రసీదు ఇవ్వవలసినఅవసరం వుండదని రెవిన్యూ మంత్రి వివరించారు. అనావృష్టివల్ల రాష్ట్రంలోకూడా ఆహారకొరత ఏర్పడిందని చెబుతూ, ప్రభుత్వం తీసికొన్న సహాయక చర్యలను మంత్రి వివరించారు సహాయకచర్యలకు 2.65 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు.

ఈ చర్యలకు తోడు ప్రభుత్వం అన్ని తరగతులకు చెందిన చెరువుగర్భపు భూములన్నింటిని మెట్ట ఆహార పంటలు పండించడానికి అనుమతించింది. స్వాధీనంచేసుకొనని ఎస్టేటు గ్రామాలలోని చిన్నతరహా నీటి పారుదల వనరులన్నిటిని మరమ్మతు చేయడానికి, పునరుద్ధరించడానికి రూ. 10 లక్షలను ప్రత్యేకంగా కేటాయించింది. ఈసహాయక చర్యలకు తోడు సుమారు రు. 8.85 కోట్ల మేరకు భూమిశిస్తుమాఫీ ఇవ్వడానికికూడ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. సుమారు రు. 2 కోట్ల మేరకు భూమిశిస్తు బకాయాలు, ప్రస్తుతము చెల్లించవలసిన బుణాలు, బుణాల బాకీల వసూళ్ళను కూడా నిలిపివేసింది. పైసహాయక చర్యలతో పాటు రూ. 1.26 కోట్ల సెస్సుపైకాన్ని వసూలుచేయకుండా ఆపివేయడం అవసరమనికూడ ప్రభుత్వం భావించింది. అప్రకారముగా ఉత్తరువులు జారీచేసిందనికూడా శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.

జిల్లా పరిపాలన:

జిల్లా పరిపాలనలో తెచ్చిన మార్పులను మంత్రి వివరించారు. జిల్లా పరిపాలనను పటిష్ఠంచేసే ఉద్దేశంతో ప్రభుత్వం కలెక్టర్ల వర్గనలు అసిస్టెంటు పదవుల స్థాయిని పెంచడం ద్వారా ఆ పదవులకు సీనియరు డిప్యూటీ కలెక్టర్లను నియమించదలచింది. తదనుసారంగా, కలెక్టర్లవర్గనలు అసిస్టెంటులుగా జిల్లాలకు 20 మెజిస్ట్రేటు/డిప్యూటీ కలెక్టర్ల పదవులను సృష్టించి ఉత్తరువులు జారీచేసింది. అవే కారణాలపై డిప్యూటీ కలెక్టర్ల వర్గంలో ఉండే రెవిన్యూ బోర్డులోని 5 సహాయ కార్యదర్శుల పదవుల స్థాయిని రెవిన్యూ శాఖలోని ఒక ప్రభుత్వ సహాయకార్యదర్శి పదవి స్థాయినికూడా పెంచి రి. చిరకాలావసరమైన ఈ చర్య ఆయా ముఖ్య స్థాయిలలో పరిపాలన పటిష్ఠం కావడానికి తోడ్పడుతుంది.

మాల్ గుజారీ, ముత్తాదారీ విధానాల రద్దు

రాష్ట్రములో కొండ ప్రాంతాలలోను, మారుమూల పశ్చిమ ప్రాంతాలలోను కొన్ని పురాతన భూస్వామ్య పద్ధతులు అమలులో ఉన్నాయి. అవి- ఖమ్మం జిల్లా, మాగూరు తాలూకాలో మాల్ గుజారీ విధానం: తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో ముత్తాదారీ విధానం మధ్యవర్తుల విధానాన్ని రద్దుపరచి ఈ ప్రాంతాలలోని రైతులను నేరుగా ప్రభుత్వానికి బాధ్యులను చేయాలన్న ప్రభుత్వ ప్రకటిత విధానాన్ని పురస్కరించుకొని, తగు రెగ్యులేషన్లు రూపొందించబడ్డాయి. భారత రాష్ట్రపతి ఆమోదం పొందడం కోసం వాటిని భారత ప్రభుత్వానికి (దేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ) పంపడము జరిగింది.

తెలంగాణాలో జాగీర్ల రద్దు

1958 ఫస్లీ ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంతపు) (జాగీర్లరద్దు)రెగ్యులేషను క్రింద మొత్తం 952 జాగీర్లు స్వాధీనము చేసుకొనబడ్డాయి. 844 జాగీర్లకు సంబంధించి అంతిమ తీర్పులు యివ్వబడ్డాయి. 52 కేసులలో నోటీసులు జారీ చేసినప్పటికి ఎట్టి క్లెయిములుగాని చేయబడలేదు. 56 కేసులకు సంబంధించి అంతిమ తీర్పులు ఇంకను యీయవలసి వున్నది. ఈ కేసులలో గూడ తాత్కాలిక తీర్పులు ఇదివరకే ఇవ్వబడ్డాయి. ఈ కేసులలో అంతిమతీర్పులు యివ్వడంకోసం జాగీర్ల పరిపాలనాధికారి చర్య తీసుకుంటున్నారు.

చితంతువులు, మైనర్లు,అశక్తులయిన వారు. 1-4-1960వ తేదీనాటికి 60 సంవత్సరాల వయస్సుపైబడిన వ్యక్తుల విషయములో, 1359 ఫస్లీ. ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణ ప్రాంతపు)జాగీర్ల (మదింపు) రెగ్యులేషనులోని 10 (ఎ) విభాగముక్రింద యింతవరకు 175 కేసులలో మదింపు గ్రాంట్లు యివ్వబడ్డాయి.

సర్వే సెటిల్మెంటు

ఆంధ్ర జిల్లాలలో స్వాధీనపరచుకున్న మొత్తం 15,915.20 చ. మైఎస్టేటు ప్రాంతాలకిగాను 15,859.24 చ. మైలలో సర్వేపనులు పూర్తిచేయబడినాయి- అంటే ఇంకా 56 చ.మైప్రదేశములో మాత్రమే సర్వేచేయాల్సి వుంది. 14,775.21 చ.మై-సెటిల్మెంటు రేట్లు ప్రవేశపెట్టబడినాయి. ఆంధ్ర సర్వే విధానాన్ననుసరించే తెలంగాణా ప్రాంతము కూడ సర్వే చేయబడుతున్నది. ఇప్పటివరకు తిరిగి సర్వేచేసిన మొత్తం ప్రదేశం 8,270.29చ.మైళ్ళని మంత్రి చెప్పారు.

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల సర్వే జరుగుతున్నది. 1965 డిసెంబరు ఆఖరునాటికి 2,712 ఎకరాల ప్రదేశములో పనిపూర్తిచేయబడి, మ్యాపులు తయారుచేయబడినాయి. 21,291 ఎకరాలప్రాంతములో పూర్తి అనునిర్ణయించేపనిపూర్తయిందన్నారు

ఉమ్మడి పట్టాల విభజన

1965 ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడిపట్టాల విభజనచట్టం అమలులోనికి తేబడింది. దానిక్రింద నిర్మాణాలు కూడ జారీ చేయబడింది- సుమారు 75 లక్షల సబ్ డివిజన్ల విషయములో పనిజరగవలసి వుంది గనుక రెవిన్యూ బోర్డువారు ఈ పథకాన్ని సుమారు నాలుగేండ్ల కాలములో అమలుపరచ సంకల్పించారు. లాభనష్టాలులేని ప్రాథమికపైపథకాన్ని అమలుపరచడంకోసం రెవిన్యూ బోర్డునుండి నివేదించిన ప్రతిపాదనలు రావలసివున్నాయి ఈలోగా ప్రభుత్వం 1965-66 బడ్జెటులోరూ. 100ల నామమాత్రపు కేటాయింపు చేసినట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

చెరువుగర్భంలోని భూముల తాత్కాలిక సాగు

ప్రస్తుత ప్రతికూల ఋతుపరిస్థితుల దృష్ట్యాను, అధికాహారోత్పత్తి అవశ్యకత దృష్ట్యాను నీటిపారుదల ద్వారా మెట్టఆహార పైరులను లేదా చెరువులో ఇంకా మిగిలివున్న నీటిని వినియోగించుకోవడానికి, నీలయిన చోట్ల వరినికూడా వండించడం, కోసం చెరువు గర్భంలోని భూములను కౌలుకు ఇవ్వడానికి ప్రభుత్వం అనుమతించినట్లు చెప్పారు. చెరువులు ఎండిపోయి, వరిగాని, నీటిపారుదల ద్వారా మెట్ట ఆహార పైరులు గాని, వండించడానికి నీలు లేని చోట్ల మెట్ట పైరులు పశుగ్రాసం కొరత దృష్ట్యా పశుగ్రాసపు పంటలు సాగు చేయడానికి అనుమతించుట కయి కలెక్టర్లకు వివేచనాధికారం ఇవ్వబడింది. కౌలు కాలపరిమితి ప్రస్తుత ఫస్లీ సంవత్సరానికిమాత్రమే పరిమితం చేయబడింది- కౌళ్లు మంజూరు చేయడానికి తహశీల్దార్లకు అధికారం ఇవ్వబడిందన్నారు.

తూర్పు పాకిస్తాన్ నుండి కొత్తగా వలసవచ్చిన 2 వేల కుటుంబాలకు పునరావాసం కల్పించడానికి ప్రభుత్వము పూనుకున్నది. 5 రవాణా క్యాంపులు తెరువబడి నదుపాయాలు కల్పించబడినాయి- శాంతిభద్రతల పునరావాసము కోసం రిజర్వేషన్ తొలగించిన 12,000 ఎకరాల అడవి భూమిలో సుమారు 6160 ఎకరాలలో నేలల సర్వేపనికూడా పూర్తయిందని మంత్రి చెప్పారు.

ఇంత వరకు బర్మా నుండి 28,430 మంది భారతీయులు విశాఖపట్నం చేరారనీ, వీరిలో అనేక కుటుంబాలను రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చేర్చడం జరిగిందనీ, వ్యాపారం చేసుకోవడానికై వారికి రూ. 2000ల మేరకు రుణాలు కూడా ఇవ్వబడినాయనీ, ఈ బుణాల మొత్తంలో 80 శాతం కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా మిగతా మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం ఇవ్వనున్నదని మంత్రి చెప్పారు.

కాస్మిక్ రేడియేషన్ పై పరిశోధనలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బెలూన్లు వదులుటకు ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 9

కాస్మిక్ రేడియేషన్ మీద పరిశోధన సాగించుటకు తాజా పరిశోధనా సంస్థ పూనుకొన్నది- ఇది అణుశక్తి సంస్థ ఆధ్వర్యాన, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరుగుతుంది-

ఈ పరిశోధనకు, మార్చి-ఏప్రిల్ మాసాలలో కొన్ని బెలూనులను ఆకాశంలోనికి పంపుతారని ప్రకటించబడింది-

బెలూనులు పాలిథిన్ పదార్థంతో చేయబడతాయి- ఇవి 80 నుండి 160 అడుగుల వరకూ లావుంటాయి- వీటిలో ఉదజనివాయువును నింపి, సూర్యోదయ కాలంలో ఆకాశంలోనికి వదలుతారు- వీటికి శాస్త్ర పరిశోధనా పరికరాలను కడతారు-

బెలూనులు 70,000 నుండి 1,20,000 అడుగుల యెత్తు వరకూ వెళ్ళగలవనిచెబుతున్నారు- బెలూనులు 200-250 మైళ్ళు ప్రయాణం చేసిన తరువాతగాని భూమిని చేరవని, అందుచేత ఇవి మన రాష్ట్రంలోనే కాక, మైసూరు రాష్ట్రంలో కూడా దిగే పరిస్థితి వస్తుందనీ భావిస్తున్నారు-

మొదటి బెలూను మార్చి వదవబడిన పంపుతారు- ఉస్మానియా విశ్వవిద్యాలయ రేడియో-బయోలాజికల్ డిపార్టుమెంటువారు వదలుతారు- దీనిలో హార్టిల్ అణుశక్తి సంస్థవారు పంపిన ఎలుకలను పంపుతారు- రేడియేషన్ వల్ల జీవులలో వచ్చే పరిణామాన్ని పరిశీలించే నిమిత్తం ఈ పరిశోధన జరుగుతున్నది-

మార్చి పదిన ఈ పరిశోధనా కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ డి- యస్- రెడ్డి ప్రారంభోత్సవం జరుపుతారు-

×...

వచ్చే నెలలో నేపాల్ ప్రధాని రాక

ఖాట్మండు, మార్చి 9

నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ సూర్యబహదూర్ థాపా మూడు దినాల పర్యటనపై ఏప్రిల్ 11న ఢిల్లీ వస్తారని అధికార రీత్యా తెలుస్తున్నది. ఆయన భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరుపడమే కాక వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారు.

స్విట్జర్లాండ్ నుండి 13 మిలియన్ డాలర్ల బుణాలు

బెర్న్, మార్చి 9

నేడిక్కడ వెల్లడించబడిన ఒప్పందం ప్రకారం 18 మిలియన్ డాలర్ల సహాయం స్విట్జర్లాండ్ నుండి భారత దేశానికి లభిస్తుంది.

ఈ సహాయం నుండి 70 మిలియన్ స్విస్ ఫ్రాంకులు వెచ్చించి భారతదేశం పెట్టుబడి వస్తువులు కొనవచ్చు.

సదరు ఈ ఒప్పందం మీద సంతకాలు జరిగాయి 15 సంవత్సరాల్లో భారత దేశానికి 81.5 మిలియన్ ఫ్రాంకుల బుణం ఈ ఒప్పందం ప్రకారం లభిస్తుంది. చెల్లింపు ఇప్పటి నుండి 10 సంవత్సరాల తర్వాత ఆరు నెల వారీ దఫాలుగా ప్రారంభమౌతాయి. మిగిలిన బుణం 5 సంవత్సరాల్లో చెల్లింపునకు వస్తుంది.

ఇద్దరు వామపక్ష కమ్యూనిస్టుల విడుదల

హైదరాబాద్, మార్చి 9

ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇరువురు వామపక్ష కమ్యూనిస్టులు డా॥ వి. రామచంద్రారెడ్డి (నెల్లూరు), శ్రీ ఎం. రామకృష్ణరావు (ఖమ్మం) ప్రభుత్వ ఉత్తర్వులపై విడుదల చేయబడ్డారు.

మరో 13 శవాలు లభ్యం

హాన్ హెంగ్ కోండలో కూలిన విమానం అవశేషాలు

శ్రీనగర్, మార్చి 9

ఇక్కడికి 60 మైళ్ళ దూరాన హాన్ హెంగ్ కొండల వద్ద కూలిపోయిన ఐ.ఎ.ఎ. ఫోకర్ ఫ్రెండ్‌షిప్ విమానంలో ప్రయాణం చేస్తూ చనిపోయిన వారి మరో 13 శవాలు నేడు కొరికాయి. ఇంతకు పూర్వం దొరికిన 18 శవాలు గుర్తింపబడి వారి వారి బంధువులకు అందజేయ బడ్డాయి.

ఇంకా ఆరు శవాలు దొరకాల్సి ఉంది.

కొంటెన పెన్నుకొరకు

ప్రభాత్ ఇంక్

Prabhat

ప్రభాత్ ఇండస్ట్రీస్ వర్క్స్, అల్వాల్. (మహారాష్ట్ర)

17 లక్షలుపైగా రైల్వే ఆస్తికి నష్టం

పశ్చిమబెంగాల్ లో ఆహారాందోళన ఫలితం

కలకత్తా, మార్చి 9

పశ్చిమ బెంగాల్ లో ఇటీవలి ఆహారాందోళనలో రైల్వే ఆస్తులకుజరిగిన నష్టం 17 లక్షలుపైగా ఉన్నట్లు నేడిక్కడఅధికారరీత్యా తెలుపబడింది.

రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మంత్రి చెప్పారు. రుణాలు ఇవ్వడానికిగాను ప్రభుత్వం ఇంతవరకు రూ. 15.08 500లు మంజూరు చేసింది. పైకార్యం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రూ. 8,00,000ల అడ్వాన్సును మంజూరు చేసింది. ప్రభుత్వ పరిశ్రమల శాఖ రూ. 14 68,980ల వ్యయంతో విశాఖపట్నం జిల్లాలో పారిశ్రామిక పథకాలను రూపొందించింది. వీటికి కేంద్రప్రభుత్వంఆర్థికసహాయంచేస్తుంది.

విలోన్ నుండి తిరిగి వచ్చిన ఆంధ్రులకు రాష్ట్రంలో పునరావాసం కల్పించడానికికూడప్రభుత్వంనిర్ణయించినట్లు కూడా శ్రీరామచంద్రారెడ్డిచెప్పారు.

అమ్మకపు పన్ను

అమ్మకపు పన్ను, వినోదపు పన్ను, జూదపు పన్నుల మూలంగా వచ్చే ఆదాయం ఏటేటా క్రమంగా పెరుగుతూ వచ్చినదని మంత్రి చెప్పారు. 1966-67 బడ్జెటు అంచనాలో అమ్మకపు పన్ను రాబడుల వద్దు క్రింద రూ. 27 కోట్లను జమ చేసుకోవడం జరిగింది. రాబోయే సంవత్సరాలలో రాష్ట్ర పంచవర్ష ప్రణాళిక అమలుకు రాష్ట్ర ఆదాయంలో అమ్మకపు పన్నుల రాబడి అధికభాగంగా ఉండగలదని తాము భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

గత శాసనసభా సమావేశంలో ప్రవేశ పెట్టబడిన 1965, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందవలసి వున్నదనీ. ఈ చర్యఫలితంగా సుమారు రూ. 4.84 కోట్లు అదనంగా వసూలవుతుందని అశించబడుతున్నదని మంత్రి చెప్పారు-

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెల్పునదేమనగా వరంగల్ జిల్లా, జనగామ తాలూకా, దూల్మిట్ట గ్రామంలో మా పెద్దలనే అర్జించబడిన మా వాయనమ్మగారగు సంబరాజు సీతారాంబాయమ్మగారికి భుక్తికై యివ్వబడిన స్థిరచరాస్తులకు మేమే హక్కుదారులమై వున్నాము. ఇప్పుడు పైన పేర్కొన్న సీతారాంబాయమ్మగారు కొద్దిరోజులక్రితం మరణించియున్నది. శిరిపురం గోపాలకృష్ణమూర్తి అనే వ్యక్తి నేనే సీతారాంబాయమ్మగారి వారసుడనని చెప్పుకొనుచు వ్యవహరించుచున్నట్లు తెలియుచున్నది. కావున పైన పేర్కొన్న మా స్థిరచరాస్తులను ఎవరైనను శిరిపురం గోపాలకృష్ణమూర్తి ద్వారా కొనుట కౌలుకు తీసుకొనుట తాకట్టు పెట్టుకొనుట మొదలగు వ్యవహారములు జరుపకూడదు; మరియు మాకు తెలియకుండా వివిధమైన అన్యాక్రాంతములు జరిపేయెడల మేము జరుపుచర్యలకు వారేబాధ్యులగుదురు

ఇట్లు

సం. రామచంద్రరావు

మోహనబాయి

నివాసం: పల్లంపట్ల,

తా: జనగామ, వరంగల్ జిల్లా.

జయ ట్రావెల్ సర్వీస్

అనంతపూర్

ప్రొప్రయిటర్: ఆర్. రంగస్వామి అయ్యంగార్

ఉత్తరదేశపు: కాశి, కేదార్, బదరి, కాశ్మీర్, మరియు అనేక ఇతర ప్రదేశముల యాత్ర

ప్రయాణం ద్రోణాచలంనుండి: 25-4-66న

మరియు

సికింద్రాబాద్ నుండి 27-4-66న ప్రారంభమగును

ప్రతిరోజూ 2 పూటల భోజనంతో మొదటి తరగతి ఛార్జీ రు. 1050-00

" " మూడవ తరగతి ఛార్జీ రు. 450-00

పూర్తి వివరములు, రిజర్వేషన్లకై సంప్రదించండి:

1. మాకు వెంకటసుబ్బయ్యశెట్టి, ద్రోణాచలం
2. బండర బాలరాజయ్య, నగలవర్తకులు, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

A.A

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు



ఒక వేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనత గాను మరియు అనేక విధములుగా పాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగములను నయముచేసిన వారినిశలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులివలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరిస్‌రోడ్, మనోహర్‌టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

టెండర్ నోటీస్

ఈ దిగువ నుదహరించిన వస్తువులను 1-4-66 వ తేదీ లగాయతు 31-3-67 వ తేదీ వరకు, హైదరాబాద్ యాఖత్‌పూరా ప్రభుత్వ "హోమ్‌ఫర్ ది ఏజ్‌డ్ అండ్ డిశేబుల్డు" (Govt Home for the aged and disabled) కు సప్లయిచేయుటకు సీల్డుటెండర్లు అనుభవముగల సప్లయిదార్ల నుండి కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	వస్తువులు	లాట్ నెం.	అన్‌ఫస్టు మని	సెక్యూరిటి పైకము
	బియ్యము, గోధుమలు, కిరాయి వస్తువులు.	I	800-00	1,000-00
	కాయకూరలు	II	50-00	200-00
	మాంసము (ఎముకలు లేనిది)	III	25-00	50-00
	ఎండి, పగిలిన కట్టెలు.	IV	50-00	200-00

టెండర్ 22-3-66 సాయంత్రము 3 గం॥ వరకు పై నుదహరించిన కార్యాలయంలో తీసుకొనబడును. మరియు అదేరోజున సాయంత్రము 5-0 గం॥ లకు సూపరింటెండెంట్ గారిచే టెండర్లు దాఖలాచేసిన వారి ఎదుట గానీ వారియొద్దనుండి లిఖితపూర్వకమైన అనుమతిపొందిన ఒక్కొక్క ఏజంట్ల ఎదుట గానీ టెండర్లు తెరువబడును. టెండర్ల తోసహా పైన నుదహరింపబడినది. లాట్ నెంబరు ఒకటికి టెండరుయిచ్చేవారు 10,000/- రూపాయలకు సాలువెన్సీ సర్టిఫికెట్ తేవలయును. లేనియెడల వారి టెండరును నిరాకరింపబడును.

నగదురూపమున చెల్లించి, టెండరుఫారము పొందవలెను. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసుచేయబడదు. మిగతా వివరములన్నియు సూపరింటెండెంట్ Home for the agad and disabled, Yakutpura ఆఫీసునుండి పనిచేయు కాలములో విచారించవచ్చును.

సూపరింటెండెంట్,
హోమ్ ఫర్ ది ఏజ్‌డ్ అండ్ డిశేబుల్డు,
యాకుత్‌పురా, హైదరాబాద్-(ఆం.ప్ర.)

హైదరాబాద్-ఎ

శుక్రవారం మార్చి 11

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా. 7-15 బ్రహ్మగీతము. 7-20 గాంధీమార్గము. 7-45 పి.ఎస్.ఘోటీకర్;వయొలిన్, 8-00 అం-వా,8-15 సంకీర్తనము, 8-30 కె.శేషాబాయ్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే),12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-30 అం-వా,1-40 హిం-వా,1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన 2-01 చిత్రసంగీత్, 2-10 ఉ-వా, 2-20 బసవరాజ్ రాజగురు 2-30 ప్రసార సమాప్తి.

సా॥5-30స్థానిక ప్రకటనలు, 5-35 లలితసంగీతం: 5-50 వద్య వాద్యం 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ) (హైదరాబాదు, కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7-00 తె-వా, 7-15 దీక్ష, (మద్రాస్ నుండి రిలే), 7-25ముఖ్య ప్రకటనలు, 7-30 జయభేరి (విజయవాడ నుండి రిలే), 7-45బుర్రిలక్ష్మీనాయుడు ఎం. శేషరావు :వయొలిన్ వి.సుబ్బారావు మృదంగం, 8-50 పార్లమెంటులో నేడు, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా. 9-30 సాహిత్యనందిని(విజయవాడనుండిరిలే), 10-00 ఎ.ఎస్.ఘోటీకర్: వయొలిన్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి

89.42 మీ (8355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాదు మాత్రమే)

మ॥ 11-45 హైదరాబాదు ఎ వలె, 12-05 ప్రసార సమాప్తి. 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వాద్య సంగీతం, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె. 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఆంగ్లములో 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 కె.

ఆహారదిగుమతులపై ఆధారపడే స్థితిపట్ల రాష్ట్రపతి విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 9

ఆహారధాన్యాల కోసము విదేశాలపై ఆధారపడి ఉండడం మన దేశంలోని ఆర్థిక వ్యవహారాలను అసమర్థతతో నిర్వహిస్తున్న లక్షణాలకు చిహ్నమని ఇక్కడ రాష్ట్రపతి డా॥ యస్. రాధాకృష్ణన్ విమర్శించారు.

పార్లమెంటు భవనమువద్ద మాజీ హోంమంత్రి పండిత్ గోవిందవల్లభ్. పంత్ నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ రాష్ట్రపతి పై విధంగా అన్నారు వివిధరాష్ట్రాలలోని శాసనసభలలో ఇటీవల శాసనసభ్యులు ప్రదర్శిస్తున్న క్రమశిక్షణ రాహిత్యాన్ని రాష్ట్రపతి గర్హిస్తూ ఈపెద్దల ప్రవర్తన దేశంలోని యువకులకు దెడుమార్గాన్ని చూపగలదని తమబాధను వ్యక్తపరిచారు.

శేషాబాయ్, 10-30 హైదరాబాదు ఎ వలె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి,7-00 తె-వా. 7-15 వాద్య సంగీతం, 7-20గాంధీమార్గము 7-45 కనుపర్తి మస్తాన్ సాహెబ్:నాదస్వరము, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాదు వలె, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు. 12-05 రాష్ట్రగానం, 12-15 వార్తలు- వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి,1-30 అం-వా,1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 లలిత సంగీతం: (హైదరాబాదు నుండి రిలే), 6-00 అం-వా, 6-05 వాద్యబృందం,6-15 ప్రాంతీయ వార్తలు, 6-25ప్రస్తుతాంశం, (హైదరాబాదు నుండి రిలే),6-30గ్రామస్థుల రేడియో గోష్ఠి,7-00 తె-వా, 7-15 దీక్ష. హైదరాబాదు నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 (జయభేరి (మద్రాసు నుండి రిలే), 7-45 సంగీత కచేరి,8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో 9-30సాహిత్య నందిని, 10-00 కనుపర్తి మస్తాన్ సాహెబ్ నాదస్వరం, 10-8 అం-వా 10-35 ప్రసార సమాప్తి. జనగణమన.

నేటి వాతావరణంలోనే హింసాత్మక వాయువు వీస్తున్నదని అసలు ఈ శాసనసభ్యులు ఆలోచించకుండానే అలా కొత్త సమస్యలు లేకుండా ప్రవర్తిస్తున్నట్టున్నారనీ, ఈ శాసనసభ్యులను ఆయాపార్టీలు ఎన్నుకొని శాసనసభలకు పంపేముందు వారి విద్యాయోగ్యతలనే కాకుండా వారిలో నైతిక బాధ్యతను, హేతుబద్ధమైన ఆలోచనను గుర్తించాలని, కేవలము వ్యక్తిగతం కులం, జాతి ఆధారముగా ఎన్నుకుంటే మాత్రం బాధలుతప్పవని రాష్ట్రపతి హెచ్చరించారు.

శ్రీ పంతుకు జోహార్లు

సర్దార్ శ్రీపంత్ ప్రముఖ పార్లమెంటేరియన్‌గా తమవిధులను నిర్వహించారని,వారిఆదర్శం ఎన్నోతరాల వరకు ప్రేరణాత్మకంగా వుండగలదని, శ్రీపంత్ గొప్పదేశభక్తుడుగా, పరిపాలకుడుగా. దేశంలోని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకై కృషిచేసిన మహనీయవక్తి అని రాష్ట్రపతి జోహార్లు అర్పించారు.

శ్రీపంత్ ఎంతో చాకచక్యంతో తమ అభిప్రాయాలను ఇతరులకు నచ్చజెప్పడంలో గొప్పవిజ్ఞతను ప్రదర్శించే వారని డా॥ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

....

రాసాయనిక పరిశ్రమల సంఘం

న్యూఢిల్లీ, మార్చి 9

రాసాయనిక పరిశ్రమల వ్యవహారాల సంఘం తొలిసమావేశం బొంబాయిలో యీ నెల 12, 13 తేదీలలో జరుగుతుంది.

కేంద్ర కార్మిక, ఉపాధికల్పన వ్యవహారాల ఉపమంత్రి, శ్రీ పావజీ ఖాన్ అధ్యక్షత వహిస్తారు.

ప్రమాదకరమైన రాసాయని కాల ఉత్పత్తి రంగంలో పని చేసే కార్మికుల ఆరోగ్య రక్షణకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలూ, యితర చర్యలను గురించి ఉత్పత్తి శక్తిని పెంపొందించేందుకు పోషకాహార పథకాలను ప్రవేశపెట్టే విషయాన్ని గురించి, రాసాయనిక పరిశ్రమలకు ఫ్యాక్టరీ చట్టాన్ని వర్తింపచేయడంలో ఎదుర్కొవలసి వచ్చే యిబ్బందులను గురించీ యీ సమావేశంలో చర్చలు జరుగుతాయి.

....

లోకసభలో 'ఖోప్ డీ'పై రాద్ధాంతం

న్యూఢిల్లీ, మార్చి 9

లోకసభలో హిందీలోనే మాట్లాడే డా॥ రామ్‌మనోహర్ లోహియా నిన్న ఏదో సందర్భములో 'ఖోప్ డీ' (తల) అన్నారు. ఆ పదము పార్లమెంటరీ వ్యవహారానికి విరుద్ధమా అనే మీమాంస జయలుదేరింది.

ఇంతకు పూర్వము ఒక సారి డా॥ లోహియా లోకసభలో "ఖోప్ డీ" అనే పదాన్ని వాడారు. ఆ సమయ సభాపతి శ్రీ హుకుంసింగ్ ఆ పదాన్ని పార్లమెంటరీ భాషకు విరుద్ధమని రికార్డులనుండి తొలిగించారు. ఈ రోజు మరో సందర్భములో డా॥ లోహియా ప్రసంగిస్తూ అదేపదాన్ని ఉపయోగించారు ఈసారి సభాపతి ఆ పదాన్ని తొలగించలేదు

వెంటనే డా॥ లోహియా లేచి సభాపతి కిందటిసారి "ఖోప్ డీ" అనే పదాన్ని తొలగించారు, మరి ఈసారి అంగీకరించారు, కాబట్టి ఆ పదాన్ని ఆనాటి రికార్డుల్లో చేర్చాలని పట్టుబట్టారు.

ఒకసారి ఆపదాన్ని తొలగించిన తర్వాత మళ్ళీచేర్చే ప్రసక్తిలేదని సభాపతి నిరాకరించారు.

సభాపతి హిందీ భాషకు అన్యాయము చేస్తున్నారని, పార్లమెంటులో కోర్టులలో భాష వృద్ధి చెందుతుందని హిందీ భాషకు దారిద్ర్యములేదని డా॥ లోహియా వ్యాఖ్యానించారు. ఇంగ్లీషులో తలను స్కుల్, బ్రేన్, మైండ్ అంటారని. అదే హిందీలో ఖోప్ డీ, మస్తు, భేజా అని వ్యవహరిస్తారని. కనుక "ఖోప్ డీ" శిష్ట వ్యవహారికమేనని డా॥ లోహియా సమర్థించారు.

కాని మాప్రాంతాల్లో ఆ పదాన్ని చెడు అర్థంలో ఉపయోగిస్తారని సభాపతి శ్రీ హుకుంసింగ్ అన్నారు.

దేశము మొత్తములో అదే అర్థములో ఉపయోగిస్తారని శ్రీ సత్యనారాయణ సిన్హా (బీహార్) బలపర్చారు. అప్పుడు డా॥ లోహియా వెంటనే అందుకొని ఒకసారి శ్రీ సిన్హానే గాంధీగారిని ప్రశంసిస్తూ "ఘుజబుకి ఖోప్ డీ హై" (గొప్ప మేధస్సు కలవాడు) అని అన్నారని జ్ఞాపకము చేశారు.

వాల్కాటుకు 22 వరకూ పోలీసు నిర్బంధం

బొంబాయి, మార్చి 9

రహస్య వ్యాపార నేరానికి గాను విచారణ చేయబడుతున్న ఇరువురు విదేశస్తులు డేనియల్ వాల్కాటు, కె. సి. డా॥ తేలు మార్చి 22 వరకు పోలీసు కస్టడీలో ఉండేట్లు అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ వి. ఎం. గెహానీ నేడు ఉత్తర్వు చేశారు.

బొంబాయి బంద్‌కు హింద్ మజ్‌దూర్ పంచాయతు మద్దతు

బొంబాయి, మార్చి 9

సంయుక్త సోషలిస్టుల ఆధ్వర్యావనడుస్తున్న హింద్ మజ్దూర్ పంచాయత్, ప్రస్తుతం నగరంలో సమ్మె సాగిస్తున్న రెండు లక్షల కార్మికుల యెడల సానుభూతి ప్రదర్శించుటకు "బొంబాయి బంద్" ను నడపాలని నిర్ణయించింది.

.....

ఆంధ్రప్రదేశ్ నుండి బియ్యం సరఫరా

హైదరాబాద్, మార్చి 9

నవంబర్ 65 నుండి 1966 జనవరి 27వ తేదీవరకు ఆంధ్రప్రదేశ్ నుండి ఇతర రాష్ట్రాలకు 91866 టన్నుల బియ్యం సరఫరా చేయబడినవి ఈ బియ్యంబదులు గోధుమను మిలోను కేంద్రంఇస్తానని తెలిపింది.1965-66కై ఇంత బియ్యం సరఫరా చేయాలని కేంద్రం ఎట్టి కోటాను నిర్ణయించలేదు.

ఈ సమాచారాన్ని నేడు రాష్ట్రశాసనసభలో వ్యవసాయమంత్రి ఎన్. సుబ్బారెడ్డి తెలిపారు.

రేపే ప్రారంభం

జగత్

సైదాబాద్, హైదరాబాద్

గౌరి ప్రొడక్షన్స్:

లోగుట్టు పెరుమాళ్ళు కెరుక

దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్

సంగీతం: కోదండపాణి

నిర్మాణం: ఎస్. భావనారాయణ

తారాగణం: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, రామకృష్ణ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.

సెలెక్టు-బొలారమ్ జగత్

(సైదాబాద్) హైదరాబాద్

అటలు: 2-30, 6-00, 9-30

మరియు ప్రభాత్-నిజామాబాద్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేటి రాత్రి

శ్రవణపేయమైన సంగీతంతో అమమానాస్పదనన్ని వేళాలతో నిండిన సామాజికోపేత గాథాచిత్రం

దర్శన్స్:

ఏరాత్ ఫిర్ న ఆయేగి

(వయోజనులకు మాత్రమే)

తా॥ పృథ్వీరాజ్, పర్మీలాటాగూర్, శైలేష్‌కుమార్, ముంతాజ్, మధుమతి, హెలెన్.

దర్శకత్వం: బిజ్ సంగీతం: ఓ.పి.నయ్యర్

జిమ్‌ఖుడ్ మహల్ (పర్ కండిషన్డు) హైదరాబాద్

ప్యారడైజ్ (పర్ కండిషన్డు) సికింద్రాబాద్

అటలు: 8-30, 6-30, 9-30

మరియు స్టేట్ హౌరంగాబాద్ హబీబ్ నాందేడ్

తదుపరి మార్పు:

న్యూ మదన్ - గుల్బర్గా

-జగత్ పిక్చర్స్ రిలీజ్

నేటి రాత్రి

దొంగదుమూతలు

అజంతా-సికింద్రాబాద్

అటలు: 2-30, 6-00, 9-30

-శ్రీ ఫిల్మ్స్

21వ వారం

శ్రవణపేయమైన సంగీతంతో నిండిన అపరాధపరిశోధక గాథాచిత్రం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్ట్‌మన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

తా: నందా, మనోజ్, మహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్ బోస్, మదన్‌పురి, హెలెన్.

దర్శకత్వం: సంగీతం:
రాజానవాతే శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్

అటలు: 8-30, 6-30, 9-30

చంద్రకాంత్ నాజ్
రాయ్‌చూర్ వర్ధణి

రీగల్ - లాతూర్

—విజయ రిలీజ్

నేటి రాత్రి

సుమంగళి

భారతీయ కళాసర్టిఫికెట్ పొందిన చిత్రం

కమల్ హైదరాబాద్ **రాజేశ్వర్** సికింద్రాబాద్

అటలు: 2-30, 6-00, 9-30

6వ సంయుక్త వారం

సర్గం చిత్రాన్స్:

'ఇన్సాఫ్'

(కొంత భాగం హైదరాబాదులో తీయబడింది.)

తా॥ పృథ్వీరాజ్, దారాసింగ్, ప్రవీణ్ చౌదరి, ఆజాద్, ఇందిర,

అశోక్ హైదరాబాద్ **ఆషా** హైదరాబాద్

మనోహర్- సికింద్రాబాద్

అటలు: 2-30, 6-00, 9-30

మరియు మెజిస్టిక్ - జాల్నా

-జగత్ పిక్చర్స్ రిలీజ్

నేడే ఆఖరి రోజు

గౌతమి ప్రొడక్షన్స్:

మహామంత్రి తిమ్మరుసు

(కొత్త ప్రింటు)

తా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, ముక్కామల, లింగమూర్తి, మిక్కిలినేని, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ్ళ, దేవిక, ఎస్. వరలక్ష్మి, ఎల్. విజయలక్ష్మి, రాజశ్రీ.

దర్శకత్వం: కె. శామేశ్వరరావు

సాగర్- హైదరాబాద్

ప్రతిరోజు 8 అటలు: 2-30, 6-00, 9-30

వాణి రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

రాత్రి చలన చిత్రములన్నిటికంటె మిన్నమైన వినోదాత్మక చిత్రం.

ఓరియంట్-బై-నైట్

ORIENT BY NIGHT

(సూపర్ టోటల్ స్కోప్ అండ్ ఈస్ట్‌మన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

రాయల్ హైదరాబాద్ అటలు: 3-15, 6-15, 9-15

నటరాజ్ సికింద్రాబాద్ అటలు: 4-00 6-45, 9-45

రేపే సా॥ 2-30కు పునః ప్రారంభం

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్

లక్షాధికారి

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య.

దర్శకత్వం: వి. మధుసూధనరావు.

సాగర్ - హైదరాబాద్

అటలు: 2-30, 6-00, 9-30

-ఎస్. ఎస్. ఆర్. పి. వర్మ



కొత్త టైరా
టివియస్ రబ్రేడా?

ఏమో యజమానికే తెలియాలి.

మీవంటి విడకలుగారి కారు యజమాన్లు పైర్లకు రిబ్రేడ్ వేయించుకొని బాటిపల్ల పూర్తి ప్రయోజనం పొందగోరుతారు. అయితే, రిబ్రేడ్ అని స్పష్టంగా కనిపించే పైర్లు వాడటం మీకు ఇష్టముండదు. టివియస్ రిబ్రేడ్ పైర్లు కొత్తవిలాగే కనిపిస్తాయి; అవి రిబ్రేడ్‌వని మీకు మాత్రమే తెలుసు.

టివియస్ ఇండియాలో రిబ్రేడ్ చేసే సంస్థల్లో కల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ గ్రూప్)

మధురై · కోయంబత్తూరు · మద్రాసు · పుదుక్కోట్టై · సికింద్రాబాద్ · తిరుచిరాపల్లి

TVS

మానవ హక్కుల సంఘ అధ్యక్షత పదవికి భారతీయుడు

న్యూయార్కు, మార్చి 9

ఐక్యరాజ్యసమితి యొక్క మానవ హక్కుల కమిషన్‌కు భారత పార్లమెంటు సభ్యులు శ్రీ కె. సి. పంత్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారు.

వీరి పేరును ఇరాన్ ప్రతిపాదించగా ఫిలిప్పైన్సు బలపరిచింది.

గుంతకల్లులో అగ్నిప్రమాదము నందు ఇరువురు బాలికల మృతి

హైదరాబాద్, మార్చి 9

అనంతపూర్ జిల్లా గుంతకల్లులో నిన్న రెండు ఇండ్లు అగ్నిప్రమాదంలో దగ్ధంకాగా ఇరువురు బాలికలు కూడా చనిపోయారని వేడిక్కడికి చేరినవర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆధునిక భారతీయ భాషల అభివృద్ధి

ప్రత్యేక సలహా సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 9

ఆధునిక భారతీయ భాషల అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలలో సలహాయివ్వడానికి భారత ప్రభుత్వం 51 మంది సభ్యులతో భారతీయ భాషా సమితి అనే పేరుతో ఒక ప్రత్యేక సంఘాన్ని నెలకొల్పింది. కేంద్రవిద్యా మంత్రి యీ సంఘానికి అధ్యక్షులు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలో భాషలఅభివృద్ధి పనివారాలను చూస్తున్న ఉపమంత్రి ఈ సంఘానికి ఉపాధ్యక్షులు.

రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులుగా రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు హోదాకు తక్కువకాని అధికారులు యిందులో సభ్యులుగా నుందురు. రాజ్యసభ సభ్యులు ఇద్దరు, లోకసభ సభ్యులు నలుగురూ, ఆధునిక భారతీయ భాషల శాఖలకు 16 మంది ప్రముఖచయితలు కూడా సభ్యులుగా వుందురు. ప్రభుత్వం మరో ఐదుగురిని నామినేటు చేస్తుంది. వీరుగాక యిందులో మరో ఆరుగురు సభ్యులు ఉందురు. శాస్త్ర సాంకేతిక పారిభాషా పద సంఘ అధ్యక్షుడూ, జాతీయ గ్రంథ ప్రచురణా సంస్థ అధ్యక్షుడు సాహిత్య అకాడమీ కార్యదర్శి, కేంద్ర దేశీయాంగమంత్రిత్వశాఖ ప్రతినిధి తదితరులు. అధికార, అనధికార సభ్యుల పదవీ కాలం అయిదేండ్లు.

"మహాపురుషాది యోగములు" గ్రంథ ఆవిష్కరణ

హైదరాబాదు, మార్చి 9

శ్రీ దివాకర్ల వెంకటసుబ్బారావు రచించిన "మహాపురుషాది యోగములు" అన్న జ్యోతిష శాస్త్ర గ్రంథాన్ని ప్రముఖ కాంగ్రెసు నాయకులు శ్రీ పెమ్మరాజు వెంకటరావు ఆవిష్కరించారు.

ప్రాచీన జ్యోతిష శాస్త్ర గ్రంథాలను ప్రచురించుటకు ప్రభుత్వం సొమ్మును కేటాయించాలని శ్రీ వెంకటరావు సూచించారు.

పరాశర హోరా శాస్త్రం పండితులను కలుసుకొనుటకు రచయిత దేశం నలుచెరగులా చుట్టివచ్చినట్లు శ్రీరావు చెప్పారు.

డిటెన్యూలపట్ల వ్యత్యాసపూర్వక ప్రవర్తనలేదు

లోకసభలో డిప్యూటీ హోం మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 9

భారత రక్షణనిబంధనలకింద నిర్బంధింపబడిన డిటెన్యూలకు అన్నిరాష్ట్రాల్లోనూ దాదాపు ఒకే రకమైన సౌకర్యాలు కల్పించబడుతున్నాయని నేడు లోకసభలో హోం వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ వి. సి. శుక్లా చెప్పారు. రాష్ట్రాల్లో రాజకీయ ఖయిదీలపట్ల అనుసరించే పద్ధతుల్లో తేడాలున్నాయన్న ప్రతిపక్షారోపణనాయన ఖండించారు.

డిటెన్యూల విషయమై కేంద్రంచేసిన సూచనల్ని పరాష్ట్ర ప్రభుత్వమూ పక్కకు నెట్టలేదని కూడా శ్రీ శుక్లా అన్నారు. రక్షణ కొరకు నిర్బంధింపబడిన డిటెన్యూలని రెండు తరగతులుగా మాత్రమే విభజించాల్సిందనీ కుటుంబ భత్యం చెల్లించేప్పుడు రు.50కి తక్కువ కాకుండా ఒక తీరున ఇవ్వబడాలనీ కేంద్రం రాష్ట్రాలకు సూచించినట్లాయన పేర్కొన్నారు.

డిటెన్యూలపట్ల రాష్ట్రప్రభుత్వాలు వ్యత్యాసపూర్వకంగా వ్యవహరిస్తున్నందుననే అనేక పర్యాయాలు డిటెన్యూలు నిరాహార దీక్షలు పూనవలసి వస్తున్నదని శ్రీ ఇంద్రజిత్ గుప్త అన్నారు.

మేకబ్బుల్లాపట్ల ప్రత్యేకత ఎందుకు చూపిస్తున్నారని శ్రీ డి. పి. శర్మ ప్రశ్నించారు. అది పాలసీ వ్యవహారమనీ ప్రశ్నోత్తరాల సమయములో దానికి జవాబివ్వజాలననీ డిప్యూటి మంత్రి చెల్లడించారు.

డిటెన్యూల్ని రాజకీయఖయిదీలుగా ఎందుకు పరిగణించడంలేదు అన్న ప్రశ్నకు జవాబిస్తూ రాజకీయ కారణాలవల్లగాని ఫలానా వ్యక్తి ఫలానా పార్టీకి చెందినందువల్లగాని నిర్బంధింపబడలేదనీ అవ్యక్తి శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందువల్లనే నిర్బంధింపబడ్డాడనీ హోం శాఖ సహాయమంత్రి శ్రీ సైనుఖులాల్ హాథీ వివరించారు.

శ్రీ అమర్‌కుమార్ సర్కార్

నూతన ప్రధాన న్యాయమూర్తిగా నియామకం

న్యూఢిల్లీ, మార్చి 9

భారత ప్రధాన న్యాయమూర్తిగా సుప్రీంకోర్టు జడ్జి శ్రీ అమర్‌కుమార్ సర్కార్‌ను నియమిస్తూ హోంశాఖ ప్రకటన వెల్వడింది.

ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగడ్కర్ మార్చి 16వ తేదీ నుండి రిటైరవుతారు.

మరాఠీ,హిందీ విద్యాలయ వార్షికోత్సవం

సికింద్రాబాదు, మార్చి 9

మరాఠీ హిందీ విద్యాలయ వార్షికోత్సవాలు గత శనివారం జరిగాయి. విద్యామంత్రి శ్రీ బలరామి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయినారు.

విద్యాలయ జాయింటు కార్యదర్శి వార్షికనివేదికను చదివారు.

మేనేజింగ్‌కమిటి అధ్యక్షులు సభకు అధ్యక్షత వహించారు.

మలేసియాతో సంప్రదింపులు జరుపం

ఇండోనీషియా అధ్యక్షులు సుకర్నో స్పష్టీకరణ

సింగపూర్, మార్చి 9

మలేసియా సమాఖ్య ఉన్నంత వరకూ తాము దాని ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్‌తో మాట్లాడమని ఇండోనీషియా అధ్యక్షులు సుకర్నో అన్నారు.

మలేసియా సమాఖ్యను ఉపసంహరించి, మలయా, ఫిలిప్పైన్సు, ఇండోనీషియా దేశాలతో మఫలిండో సమాఖ్యను ఏర్పరచితేనే తాను తుంకుతో సంప్రదింపులు జరుపుతానని సుకర్నో అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ప్రసంగిస్తూ సుకర్నో ఈ విషయాన్ని చెప్పారు.

ఫిలిప్పైన్సు మలేసియాను గుర్తించటాన్ని జకార్తా రేడియో వ్యతిరేకించినది.

వియత్నాంలో అమెరికా దురాక్రమణను ఖండించి, వారు వెంటనే వయిదొలగాలని జకార్తా రేడియో కోరింది.

హైదరాబాదువద్ద అణువిద్యుత్ కేంద్రం

ప్రతిపాదన ఏమీలేదని ప్రధాని చెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 9

హైదరాబాదులోగాని హైదరాబాదు సమీపంలోగాని అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏమీలేదని నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తెలియజేశారు.

అవకాశాన్నిబట్టి రాష్ట్ర రాజధానిలో టెలివిజన్ ఏర్పాటు

ముందు నాలుగు పెద్ద నగరాలలో ఏర్పరచ దలచినట్లు రాజ్యసభలో మంత్రి ప్రకటన

కొత్తఢిల్లీ, మార్చి 9

టెలివిజన్ విస్తరణకు నాల్గవప్రణాళికాకాలంలో 4.7కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని వనరులను బట్టి ఇది అమలుజరుపబడుతుందనీ రేడియోసమాచారశాఖమంత్రి శ్రీ రాజబహదూర్ రాజ్యసభలో చెప్పారు.

వెంటనే కలకత్తా, బొంబాయి, మద్రాసు, కాన్పూరు నగరాలలో టెలివిజన్ ప్రసారపరికరాలు ఏర్పాటు చేయాలనీ, తరువాత వీలును బట్టి వీటిని రాష్ట్ర రాజధానినగరాలకు విస్తరింపచేస్తామనీ ఉపమంత్రి శ్రీమతి నందినీ శతపథి చెప్పారు.

రైతులకు సువర్ణావకాశం!



విశ్వాస్ ఆయిల్ ఇంజన్లు 5 నుంచి 12 హెచ్. పి. వరకు తక్కువ ధరలపై రెడీ స్టాకు నుంచి లభించును.

ఈ ఇంజన్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ డైరెక్టరువారిచే 30-6-1965 తేది హెచ్. పి. ఎస్. (8) 2005/64 నెంబరు సర్క్యులర్ ద్వారా ఆమోదించబడినవి.

వలయువారు మాతో సంప్రదించండి:

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

శ్రీ కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ

ఫోన్: 74808-78412 తంతి: (ADITYA)

సబ్ ఆఫీసు : వరంగల్

డీలర్లు:

1. విక్టరీ ట్రేడర్స్, కాపువీధి, నెల్లూరు.
2. శ్రీ గణేశ్ మెషినరీ స్టోర్స్, బళ్ళారిరోడ్, అనంతపూర్.
3. విజయ ఇంజనీరింగ్ స్టోర్స్, 9/71 బళ్ళారిరోడ్, అనంతపూర్.
4. శ్రీ వి. నారాయణప్ప, ఎ. కొండాపురం, అరకతవేముల పోస్టు, తాడిపత్రి తాలూకా, అనంతపూర్ జిల్లా.
5. శ్రీ రాజశేఖర ఆయిల్ ఇంజన్స్ స్పేర్ పార్ట్సు అండ్ ఎలక్ట్రికల్స్ మ్యునిసిపల్ స్టాల్ నెం. 6, మద్రాస్‌రోడ్, కడప.
6. శామారావు జగ్గయ్య అండ్ సన్స్, కరీంనగర్.
7. శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ అండ్ ఇంజనీరింగ్ కం. గాంధీచౌక్ ఖమ్మం.
8. సన్ ఇంజనీరింగ్ కంపెనీ, డాబా గార్డెన్స్, మెయిన్‌రోడ్, విజయనగర్, వైజాగ్ జిల్లా.
9. శ్రీ కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కం. స్టేషన్‌రోడ్, నిడదవోలు పశ్చిమ గోదావరి జిల్లా.
10. శ్రీ గోపాలకృష్ణ ఇంజనీరింగ్ కంపెనీ, పాత మ్యునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ-1

In the Court of the II Asst. Judge,
City Civil Court, Hyderabad.
E. A. 257/1965

B. Suryanarayana — Decree Holder
Vs
K. D. L. Manoharam, R/o 158 Sanatnagar, Hyderabad. — Judgement debtor

The above petition to restore E. P. 47/1965 is posted to 11-3-1965 for J. D's appearance at 11 A. M. On default it will be decided exparte.

G. S. Dwarakeswara Rao,
Advocate for D. H.

Hyderabad

విజయవంతమైన 6వ సంయుక్త వారం

శ్రీ అనురూపా థియేటర్స్ వారి

పలాటి యుద్ధము

రాయుడు కె. రాజేశ్వరరావు

ప్యాలెస్ * అంజలి

హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజూ 8 ఆటలు: 2-15, 6-00, 9-30

—ఉషా రిలీజ్

Printed and published by N. Marotham Gupta, for Golkonda Publications at Golkonda printing press Hyderabad (A. P.)

పి. అండ్ టి. డిపార్టుమెంటు ఆంధ్రసర్కిల్

పోస్టు ఆఫీసులలోను, డిపార్టుమెంటులోని టెలికమ్యూనికేషన్ వింగ్‌లోను, ఆర్. యం. యస్. శాఖలలో టైమ్‌స్కేల్ గుమాస్తాలకొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. సార్టర్లు మరియు క్లర్క్సు పదవులు (మహిళలు కూడ అర్హులు) శాశ్వతాధికము కాని భాయమత్యే అవకాశములు గలవు లేదా చాల రోజులు ఎడతెగకుండా పొడిగించు అవకాశములు గలవు. వేతనము రు. 110-4-150-5-175 EB-7-240 ప్లస్ మామూలు అలౌన్సులు. విద్యా యోగ్యతలు:- మెట్రిక్యులేషన్ ప్యాస్‌గాని లేక వారు తీసుకొను సబ్జక్టులకు సంబంధములేకుండా బోర్డులేక విశ్వవిద్యాలయములచే నిర్వహింపబడిన సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత గాని లేక రాష్ట్ర గవర్నమెంటు మినిస్టీరియల్ సర్వీసెస్‌కు అర్హులుఅయి ఉండవలెను. సిక్స్త్ ఫారంలో గాని లేక హైయర్ సెకండరీ మల్టీపర్పస్ స్కూల్ యొక్క 11 వ తరగతిలో ప్యాసుగాని పొందినవారు. ఇంగ్లీషు ఒక సబ్జెక్టుకాకుండా నియమితపరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు కూడా రిక్రూట్ మెంటుకు అర్హులే అయితే అట్టి అభ్యర్థి డిపార్టుమెంటల్ రూల్సు, గ్రేడ్ ప్రకారము నిర్వహింపబడే పరీక్షకు కూర్చొని ప్యాసుకావలెను. వయస్సు:- 1-7-1966 తేదివాటికి 18 సంవత్సరములకు తక్కువ 28 సంవత్సరములకు ఎక్కువ ఉండకూడదు. నిమ్నజాతి, నిమ్నతరగతుల అభ్యర్థుల విషయములో వయస్సు పరిమితిలో 5 సంవత్సరములు రియాయతి ఉంటుంది. తొలగింపబడిన కంపాలీల విషయములోను, బర్మా రిఫ్యూజీల విషయములో కూడ వయస్సు పరిమితియందు కొంత రియాయతి ఉంటుంది. (వివరములు అభ్యర్థులకు యివ్వబడు దరఖాస్తు ఫారములలో కలవు.)

నియమములు, నియామకములతో కూడిన దరఖాస్తుఫారములు జనరల్ పోస్టాఫీసు, హైదరాబాద్, అన్ని హెడ్ పోస్టాఫీసులలోను మరియు ఆంధ్రప్రదేశము లోని అన్ని డిపార్టుమెంటల్ పోస్టాఫీసులలో 18-4-1966 వరకు అభ్యర్థులు ఉచితముగా పొందగలరు. ఆంధ్రప్రదేశ్‌లో చేరక యితర ప్రాంతములలో నివసించు అభ్యర్థులు పోస్టుమాస్టర్ జనరల్ ఆంధ్రసర్కిల్, హైదరాబాద్-1 వారి కార్యాలయము నుండి పోస్టుద్వారా పొందవలెను.

దరఖాస్తులు వటికి సంబంధించిన డాక్యుమెంట్లతోసహా పోస్టుమాస్టర్ జనరల్ ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్-1 వారికి గాని లేక సమీపములోవున్న ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ద్వారాగాని వారికి 15-4-1966 వరకు అందునట్లు పంపవలెను. 15-4-1966 తేదితర్వాత వచ్చు దరఖాస్తులు నిరాకరింపబడును. ప్రతి అభ్యర్థి ఒక దరఖాస్తు మాత్రమే పంపవలెను.

మెట్రిక్యులేషన్ పరీక్షలోను లేక విశ్వవిద్యాలయము లేక బోర్డుచే నిర్వహింపబడిన సమానమైన పరీక్షలోను వచ్చిన మొత్తము మార్కులకు యెక్కువ విద్యాయోగ్యతలు మరియు కిడారంగము యోగ్యతలకు లోనస్ మార్కులు కలిపితే వచ్చిన మార్కుల శాతమునుబట్టి వుండును. అభ్యర్థులతో వారి ఎన్నిక విషయమైన ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు నిర్వహింపబడవు. ఎన్నికైన అభ్యర్థులకు మాత్రమే యెన్నిక ఫలితము తెలుపబడును. ఎన్నికైన అభ్యర్థులు అపాయింటుమెంటుకు పూర్వము నియమిత శిక్షణ పొందవలసి ఉంటుంది. మరియు అపాయింట్ మెంటు శిక్షణకు పూర్వము సెక్యూరిటీ యివ్వవలసి వుంటుంది. నిమ్నజాతులు, నిమ్నతరగతులు మరియు యితర వెనుకబడిన తరగతులకు ఇదివరలో జరిగిన రిక్రూట్ మెంట్‌లో గెలుపొందిన అభ్యర్థులకు వచ్చిన పర్సంటేజ్ మార్కుల వివరములు వరుసగా 65.5; 55.7; మరియు 46.6.

శాఖల వివరము

యూనిట్	అన్‌రిజర్వుడ్	నిమ్నజాతి	నిమ్నతరగతి	మొత్తం
పోస్టల్ డివిజన్				
అనంతపూర్	10	1	—	11
కడప	8	1	—	4
పశ్చిమ గోదావరి	4	8	—	7
కర్నూల్	5	8	1	9
కృష్ణ	10	1	1	12
మహబూబ్‌నగర్	5	2	1	8
నెల్లూర్	[illegible]	—	—	[illegible]
నిజామాబాద్	4	2	1	7
శ్రీకాకుళం	2	1	—	3
విశాఖపట్నం	5	1	1	7
ఆర్. యమ్. ఎస్. డివిజన్				
ఏ. టి. డివిజన్	6	1	2	9
ఇంజనీరింగ్ డివిజన్				
గుంటూరు	7	1	—	8
హైదరాబాద్	3	1	1	5
కర్నూల్	2	1	—	3
విజయవాడ	2	—	—	2
ఏ. ఓ. టి. ఆర్. హైదరాబాద్	8	3	1	12
అసిస్టెంట్ ఇంజనీర్ సర్కిల్. స్టోర్ డిపో, సికింద్రాబాద్.	2	—	1	3

DA-6(610)/65.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

తేది: 8-3-66

ఈ క్రింద తెలుపబడిన పనులకుగాను హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ యొక్క రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు కమిషనర్ గారిపేర ఈ క్రింద సంతకముచేసిన వారి కార్యాలయమునకు 15-3-1966 తేదీ సా॥ 4-00 గంటల వరకు గాని లేక అంతకుముందుగాని అందునట్లు పంపవలెను. వీటిని అదేరోజు సా॥ 4-50 గంటలకు తెరువబడును.

టెండర్లను స్పష్టముగాను, అందరికి తెలియునట్లుగాను వ్రాయవలెను. మునిసిపల్ కమిషనర్‌కు తక్కువ టెండరును మాత్రమే అంగీకరించవలసిన బాధ్యతలేదు. టెండరు షెడ్యూలు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రజారోగ్య సెక్షన్ నుండి పొందవచ్చును.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేట్ మొత్తము	2½% ఎర్నెస్టు పైకము	పూర్తి చేయవలసిన కాలము
1.	స్లమ్ క్లియరెన్స్ స్కీమ్ క్రింద భవనముల నిర్మాణము కొరకు యం. యస్. టెస్టెడ్ కౌండ్ కార్బ్ సప్లయి చేయుట. 1/4" కార్బ్ 11.25 టన్నులు 3/8" ,, 46.50 ,, 1" ,, 4.50 ,, 5/8" ,, 6.75 ,,	రు. 68100/-	రు. 1702-50	ఒక వారం

షరతులు :-

1. సరుకును హైదరాబాద్‌లో చార్మినార్ యందు గల హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్టోర్సు యందు అందచేయవలెను.
2. టెస్టెడ్ మెటీరియల్ ను మాత్రమే సప్లయి చేయవలెను.
3. 1/4" కార్బ్స్ మినహా మిగతా కమ్మీలన్నియు 86' పొడవు ఉండవలెను.
4. ఎర్నెస్టు పైకము రు. 1702-50 స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క పత్తర్‌గట్టి బ్రాంచిలో "వాన్ మునిసిపల్ ఫండ్స్ డిపాజిట్" క్రింద జమకట్టవలెను.
5. టెండర్ రేట్లు అన్నివిధముల పన్నులు మరియు లండిలార్జీలతో సహా ఉండవలెను.

సం॥ × × ×

సిటి ఇంజనీర్

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

మానవ హక్కుల సంఘ అధ్యక్షత పదవికి భారతీయుడు

జంటనగరాలలో రేపే ఉ॥ 11-30 గం. ఆటతో ప్రారంభం

ఈ సంవత్సరపు వినోదాత్మక సాంఘిక గాథా చిత్రం

శారదాశంకర బిందోపాధ్యాయ నవల "నా" ఆధారంగా తీయబడిన చిత్రం

డిలక్స్ ఫిలిమ్స్:

*** దేవర్ ***

తా: ధర్మేంద్ర, షర్మిలాటాగూర్, శశికళ, దేవన్ వర్మ, ధుమల్, సులోచన.

సంగీతం: గోపన్ — నిర్మాత, దర్శకుడు: మోహన్ సేగల్

ఒకే పర్యాయం:

అశోక్ హైదరాబాద్ — ఆషా శాలిబండ, హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది, 4 ఆటలు: మ॥ 11-30, 2-45, 6-00, 9-30

గుల్జార్ పురానాపూల్ — గుల్జార్ ఎమ్. బీదర్ — సింధ్ లాతూర్

-మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ రిలీజ్

రేపే ఉదయం 11-00 గంటల ఆటతో విడుదల

దీపక్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్ — శ్రీనివాస్ వరంగల్

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: ఉ॥ 11.00, 2.30, 6.00, 9.30

ముందుగానే మీ సీట్లు రిజర్వు చేసుకోండి

దీపక్ : ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం॥ వరకు.

అజంతా : ఉ॥ 10-00 నుండి మ॥ 1-00 గం. వరకు మరియు సా॥ 4-00 నుండి 7-00 గం. వరకు.